

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఆశా భోంస్లే కన్నుమూత



సంపుటి : 14 | సంచిక : 104 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 13-04-2026 | పేజీలు :12 | వెల :03/-


# సంగీత సామ్రాజ్ఞి ఆశా భోంస్లే మృతి: మోదీ తీవ్ర సంతాపం

**దేశం ఒక అద్భుతమైన గాత్రాన్ని కోల్పోయిందన్న ప్రధాని**

**ఆశా భోంస్లే సంగీత ప్రస్థానం చిరస్మరణీయమని కొనియాడారు**

**భారతీయ సంస్కృతికి ఆమె చేసిన సేవలు అజరామరం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 భారతీయ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న దిగ్గజ గాయని ఆశా భోంస్లే మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని మరియు విచారాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం కన్న అత్యంత ప్రతిభావంతురాలైన, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన గాయనులలో ఆశా భోంస్లే ఒకరని ఆయన కొనియాడారు. దశాబ్దాల కాలం పాటు సాగిన ఆమె సంగీత ప్రస్థానం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాలను హత్తుకుందని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఆమె గాత్రంలో ఉన్న వైవిధ్యం మరియు మాధుర్యం సాటిలేనివని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. అది ఆత్మను కదిలించే మెలోడీ పాటలైనా లేదా ఉత్సాహాన్ని నింపే వేగవంతమైన కంపోజిషన్లైనా, ఆమె కంఠంలో ఒక అద్భుతమైన తేజస్సు ఉండేదని ఆయన ప్రశంసించారు. ఆశా భోంస్లేతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని మరియు వివిధ సందర్భాల్లో ఆమెతో జరిపిన సంభాషణలను తాను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని ప్రధాని భావోద్వేగంగా వెల్లడించారు. ఆమె మరణం సంగీత లోకానికి పూడ్చలేని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో ఆశా భోంస్లే కుటుంబ సభ్యులకు, ఆమె అభిమానులకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ, ఆమె ఆలపించిన వేలాది గీతాలు ప్రజల జీవితాల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాల సంగీతకారులకు ఆమె ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తారని, భారతీయ చలనచిత్ర మరియు లలిత సంగీత చరిత్రలో ఆమె పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని ప్రధాని తన నివాళిలో అర్పించారు. ఆశా భోంస్లే మరణవార్త తెలియగానే దేశవ్యాప్తంగా సంగీత కళాకారులు మరియు ప్రముఖులు నివాళు లర్పిస్తున్నారు. ఆమె పాడిన పాటలు భాషా సరిహద్దులను దాటి ప్రతి భారతీయ ఇంట్లోనూ ఒక భాగమయ్యాయని వారు గుర్తు చేసుకుంటున్నారు. వెయ్యికి పైగా సినిమాల్లో, వివిధ భాషల్లో పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్న ఆమె ప్రయాణం అసాధారణమైనదని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఆమె లేని లోటు భారతీయ సినిమా రంగానికి మరియు సంగీత ప్రపంచానికి ఎంతో పెద్దదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఆమె అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆమె అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించే అవకాశం ఉండటంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక శకాన్ని ముగించి వెళ్లిన ఈ సంగీత సరస్వతికి యావత్ భారతదేశం కన్నీటి వీడ్కోలు పలుకుతోంది. ఆమె పాటలు గాలిలో తరంగాలుగా ఉన్నంత కాలం ఆశా భోంస్లే మనందరి జ్ఞాపకాల్లో జీవించే ఉంటారని సంగీత అభిమానులు నమ్ముతున్నారు. ప్రభుత్వం కూడా అధికారిక లాంఛనాలతో ఆమెకు అంతిమ నివాళి అర్పించేందుకు సిద్ధమవుతోంది.

## మహిళా బిల్లు కొత్త శకానికి నాంది



అరసవల్లి, ఏప్రిల్ 12 మహిళా బిల్లు కొత్త శకానికి నాంది అని తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్, జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పైడి సింధూర తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలో నారీ శక్తి వందన్ కార్యక్రమం నిర్వహించారు. మహిళా బిల్లు కొత్త శకానికి నాంది అని తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్, జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పైడి సింధూర తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలో నారీ శక్తి వందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకూూ 33 రిజర్వు చేయడం మహిళా సాధి కారితకు ఒక ముందడుగు అని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో సమర్థ వంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, దీనికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు, టీడీపీ నాయకులు పిరియా మాధవి, పి.మహాలక్ష్మి, డి.రమణమ్మ, బీజేపీ నాయకులు వి.లలిత, జనసేన నాయకులు కె.సుశీల పాల్గొన్నారు.

## మే 13 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్



హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. ఫస్ట్ ఇయర్ లో 66.94 శాతం ఉత్తీర్ణత సాధించగా.. సెకండియర్ లో 75.61 శాతం పాసయ్యారు. ఇంటర్ పరీక్షల రీ కౌంటింగ్ , రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 13 నుంచి 20 వరకు అప్లయ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13 నుండి ప్రారంభం కానున్నాయి. సప్లిమెంటరీ పరీక్ష ఫీజు ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 20 వరకు చెల్లించవచ్చు. రెండు సెషన్స్ లో పరీక్షలు జరగనున్నాయి. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మే 22 న ప్రారంభం కానుండగా రెండు సెషన్స్ లో ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు.

## హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తాం



మాపై దాడి చేస్తే నరకానికి పంపిస్తాం.. ట్రంప్ వార్నింగ్ : ఇరాన్‌తో చర్చలు విఫలమైన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా–ఇరాన్ మధ్య పాకిస్తాన్ వేదికగా జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఇరాన్‌తో చర్చలు విఫలమైన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా–ఇరాన్ మధ్య పాకిస్తాన్ వేదికగా జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇరాన్ వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయన్నారు. ఇరాన్ నుంచి ఎవరైనా అమెరికాపై దాడి చేస్తే వారిని నరకానికి పంపించడం ఖాయమని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్



పేరు మార్పుపై పరిశీలన చేస్తున్నాం : కేటీఆర్ కీలక వ్యాఖ్యలు. 2027లో ప్రజా సమస్యలపై పాదయాత్ర. పార్టీకి, ప్రజల మధ్య గ్యాప్ వల్లే గత ఎన్నికల్లో ఓడాం. ఆ నలుగురు సీఎంలు బాగా పాలించారు. బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్ పార్టీగా పేరు మార్పు చేసే అంశాన్ని పరిశీలన చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ముగిసిన తరువాత కొంతమంది మీడియా సభ్యులతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు కీలకవ్యాఖ్యలు చేశారు. పార్టీ పేరు మార్పు గురించి ఆలోచన తమ పరిశీలనలో ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## పార్టీ జెండా రంగు రివీల్ చేసిన కవిత



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయనున్న కొత్త రాజకీయ పార్టీ జెండా, ఎజెండాలో నీలిరంగు ఉంటుందని శనివారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నమ్మకత్వానికి నీలం రంగు చిహ్నమని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వేషన్ వేదికగా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు కవిత శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా నిజామాబాద్‌లో ప్రకటించారు.

## నూర్జహాన్‌కు కన్నీటి వీడ్కోలు

నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి/బాన్సువాడ



ఆమె పోరాటాలను, అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అంతిమయాత్రలో పాల్గొన్న వేలాది మంది పాడే మోసిన సీపీఐ(ఎం), సీఐటీయూ నేతలు. బాన్సువాడలో ముగిసిన నూర్జహాన్ అంత్యక్రియలు. వివిధ జిల్లాల నుంచి హాజరైన పలువురు. విప్లవ ఫైటర్‌గా సమాజ మార్పు కోసం కృషి చేశారని కొనియాడిన వక్తలు. సమసమాజ స్థాపన కోసం, దోపిడీ రహిత సమాజం కోసం, పెట్టుబడిదారి వ్యవస్థ అంతమే అంతిమలక్ష్యంగా కార్మిక హక్కుల కోసం ఉద్యమించిన నాయకురాలు, సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అంతియయాత్రకు వేలాదిమంది తరలివచ్చారు. ఊపిరితిత్తుల సంబంధిత అనారోగ్యానికి గురై శనివారం నూర్జహాన్ కన్నుమూయగా.. ఆదివారం బాన్సువాడలో అంతిమయాత్ర నిర్వహించారు. కార్మికులు, నాయకులు కన్నీటితో వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు నూర్జహాన్ అంత్యక్రియలు ఆదివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో నిర్వహించారు.

## అమరావతిపై వైసీపీవి అన్నీ తప్పుడు ప్రచారాలే: మంత్రి నారాయణ



అమరావతి, ఏప్రిల్ 11: రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారాయణ మండిపడ్డారు. శనివారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి మాట్లాడుతూ.. అమరావతిలో పనులు వాయు వేగంతో మూడు షిఫ్టుల్లో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారుల భవనాలు మే నెలాఖరుకు హ్యాండోవర్ చేస్తామని తెలిపారు. మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయన్నారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ పనులు 2027 నాటికి పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్లు సహా ప్రధాన నిర్మాణాలు 2028 ఆగస్టు నాటికి సిద్ధం చేస్తామని మంత్రి వెల్లడించారు.మూడు సంవత్సరాల్లో అమరావతి ఫస్ట్ ఫేజ్ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. రాజధాని సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ కాదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. 2014లోనే ల్యాండ్ పూలింగ్ ద్వారా స్పష్టమైన ప్రణాళిక రూపొందించామని చెప్పారు. భవిష్యత్తులో భూముల విలువ పెరుగుదల దృష్ట్యా 5 వేల ఎకరాలు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఆ భూముల విలువతో తీసుకున్న రుణాలు చెల్లించే విధంగా ప్లాన్ చేశామని వివరించారు. రాజధాని ఖర్చులపై తప్పుదారి పట్టించే ప్రచారం జరుగుతోందని.. స్క్వేర్ ఫీట్ ధరలను వక్రీకరిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 12 :**

బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల చీఫ్ ఎగ్జామినర్, ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ ఆదివారం తెలిపారు. మొత్తం 114 మంది ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 99 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 15 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. 6 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లు గా వ్యవహరించారని ప్రిన్సిపాల్ వివరించారు. ఇందుకు సంబంధించి ఈ నెలాఖరులోగా ఫలితాలను వెల్లడిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రధమ నందిశ్వర ఆలయంలో సింగనపల్లి లోకేష్, అంజలిల వివాహం



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 (పల్లె వెలుగు ):**

నూతన వధూవరులను ప్రత్యేకంగా ఆశీర్వదించిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఉచిత విద్యుత్, కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ నంద్యాల ప్రధమ నందీశ్వర స్వామి ఫంక్షన్ హాల్ ప్రధమ నందీశ్వర స్వామి ఆలయ ఫంక్షన్ హాల్ లో సింగనపల్లి వారి లోకేష్, అంజలి దంపతుల వివాహం అత్యంత వైభవంగా జరిగింది.నంద్యాల పట్టణంలోని ప్రధమ నందీశ్వర స్వామి ఆలయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు అధికారులు, రాజకీయ, నాయకులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతన వధూవరులను ప్రత్యేకంగా ఆశీర్వదించిన అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి,తదితరులు ఆశీర్వదించారు.ఫంక్షన్ హాల్ను విద్యుత్ బల్బుల కాంతులతో పలు రకాలైన డిజన్లతో ఏర్పాటు చేసి,వివాహ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ, పలు రకాల వంటకాలతో మంచి ఆతిథ్యం కల్పించారు.నూతన వధూవరులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా జీవించాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తూ అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేసి, ఉచిత విద్యుత్తు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.గత ప్రభుత్వం రజకులకు రుణాలు ఇచ్చి, ఆదుకున్నారని ఇప్పుడు చేతివృత్తులు చేసుకుంటూ కులవృత్తిగా జీవనం సాగిస్తున్నమేము ప్రభుత్వం ఆదుకొని ఉచిత విద్యుత్తు, రుణాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.

# ఆత్మకూరు సబ్ డివిజన్ లో రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నేడు (సి ఏ ఎస్ ఓ) కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ







**సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిల్ లకు జరిమాన. నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా ప్రజలకు అవగాహన ఏర్పాటు. ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో నందికొట్కూరు, వెలుగోడు పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు ఆత్మకూరు రూరల్ సర్కిల్ వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంతకందాల గ్రామం నందు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించడంతో పాటు అక్రమ మద్యం 20 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నందికొట్కూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షికారి పేట నందు ఆపరేషన్ వజ్రపహారి కార్యక్రమంలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రికార్డులు లేని జరిమానా విధించడంతో పాటు షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ ర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

# ఈ నెల 13న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ నెల 13వ తేదీ (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి ర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించనున్నామన్నారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత రమణ మూర్తికి కళారాధన, లయన్స్ క్లబ్ సత్కారం

**వైష్ణవ వెంకటరమణమూర్తి సాహితీ సేవలు విశిష్టమైనవి: ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు. ఉగాది పురస్కారాలు పునరుద్ధరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నంద్యాల కు చెందిన సాహితీవేత్త వైష్ణవ వెంకట రమణమూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం స్వీకరించిన సందర్భంగా కళారాధన సాంస్కృతిక సంస్థ కార్యాలయంలో కళారాధన, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఘనంగా సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన, మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ పాల్గొని రమణమూర్తిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ రమణమూర్తి చేసిన విశిష్ట సాహితీ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించడం హర్షణీయమన్నారు. రమణమూర్తి అనేక కావ్యాలు రచించడమే కాకుండా పద్య సాహిత్య ప్రాచుర్యానికి చేసిన సేవలు విశిష్టమైనవనీ ప్రశంసించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రమణమూర్తి చిన్నయ్య సూరి సాహితీ సంస్థ ద్వారా తెలుగు సాహిత్య ప్రాభావానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉగాది, కళా రత్న పురస్కారాలు గత సంవత్సరం నుండి కూటమి ప్రభుత్వం పునరుద్ధరించడం పట్ల రాష్ట్రంలోని కళాకారులు సాహితీవేత్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వివిధ రంగాల సేవలను గుర్తించి ఈ పురస్కారాలు అందించడానికి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు కవులు నరేంద్ర, డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు రమణమూర్తి సాహితీ సేవలను ప్రస్తుతిస్తూ కవితా గానం చేశారు. రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు పద్యం ప్రాచుర్యానికి తన జీవితమంతా కృషి చేయడం జరిగిందని, తన రచనల పైన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం పరిశోధన గ్రంథం రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు, మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,ప్రముఖ తెలుగు కవులు, అధ్యాపకులు అవ్వారి శేష ఫణి,డాక్టర్ కురుమేటి కిషోర్, నరేంద్ర, నీలకంఠమాచారి, కొప్పుల ప్రసాద్, మహమ్మద్ రఫీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల వైఎస్ నగర్‌లో ఆధ్యాత్మిక శోభ.. వైభవంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట.. హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాయి. వైఎస్ నగర్‌లో నూతనంగా నిర్మించిన హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. నంద్యాల వైఎస్ నగర్ ఆధ్యాత్మిక వేదికగా మారింది. ఇక్కడ నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. తెల్లవారుజాము నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, హోమాలు, జపాదులతో ఆలయ ప్రాంగణం పునీతమైంది. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ క్రతువును చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆలయ ధర్మకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ నగర్ భక్తులకు ఈ ఆలయం ఒక దివ్య ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. "సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంలో ఇలాంటి దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నంద్యాల మరియు వైఎస్ నగర్ ఈ ప్రజలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు." అయ్యప్ప స్వాములు, స్థానిక భక్తుల రాకతో వైఎస్ నగర్ వీధులన్నీ అయ్యప్ప నామస్మరణతో మారుమోగాయి. ప్రతిష్టా మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ వేడుక నంద్యాల పట్టణంలో ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని మిగిల్చింది. వేద మంత్రాల సాక్షిగా జరిగిన ఈ విగ్రహ ప్రతిష్టతో వైఎస్ నగర్ అయ్యప్ప నామస్మరణతో పులకించిపోయింది. భక్తులంతా స్వామివారి ఆశీస్సులు పొంది పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇన్చార్జి నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవీ రమణ, నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో అంతర్జాతీయ స్థాయి 'లగ్జరీ బ్యూటీ సెలూన్' ప్రారంభం






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణ వాసులకు అంతర్జాతీయ స్థాయి సౌందర్య సేవలను చేరువ చేస్తూ ' లగ్జరీ బ్యూటీ సెలూన్ అండ్ మేకప్ అకాడమీ ' ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రొఫెషనల్ బ్యూటీషియన్, మేకప్ ఆర్టిస్ట్ ఎం. సుహాసిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆమె కుమార్తె నాగ యశస్వి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకకు గగ్గుటూరు మాజీ సర్పంచ్ సద్దల పద్మావతి, వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ నాగేంద్ర, పార్టీ నేత సద్దల చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం సెలూన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సుహాసిని మాట్లాడుతూ, నంద్యాల ప్రజలకు మెట్రో నగరాల స్థాయి సౌందర్య చికిత్సలను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన హైడ్రా ఫేషియల్స్, కొరియన్ ఫేషియల్స్‌తో పాటు వృత్తిపరమైన మేకప్ సేవలు ఇకపై స్థానికంగానే లభిస్తాయని ఆమె వివరించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులందరికీ అన్ని రకాల సేవలపై 20 శాతం ప్రత్యేక రాయితీని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సంజీవ నగర్ లోని రామాలయం ఎదురుగా పల్లవి టెక్స్ టైల్స్ ఎదురుగా ఉన్న తమ సంస్థను సందర్శించి నాణ్యమైన సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, శంకర్, సురేష్, శ్రీను, సురేఖ తదితరులు పాల్గొని సందడి చేశారు.

# ఐపీఎల్ బెట్టింగ్, జూదం పై కఠిన చర్యలు కర్నూలు ఎస్పీ

**కర్నూల్ క్రైమ్ న్యూస్.**



ఐపీఎల్ బెట్టింగ్ , మట్కా, జూద కార్యకలాపాలపై రాజీపడని కఠిన చర్యలు చేపట్టాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణపై ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో జూద కార్యకలాపాలు కట్టడి చేయాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ ఐపీఎల్ మ్యాచ్‌లను ఆధారంగా చేసుకుని ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసే ప్రమాదంఉన్నదని హెచ్చరించారు. బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయిన వ్యక్తులు దానిలో నుండి బయటపడలేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇలాంటి చర్యలు కేవలం వ్యక్తిగత జీవితశీ పైన నే కాకుండా, మొత్తం కుటుంబం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, సమాజంలో నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నాయని కర్నూలు ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు తమ పరిధిలోని అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. అలాగే క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూద కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలన్నారు .ఎవరైనా ఈ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పోలీసు అధికారులు తమ పరిధిలో ఐపీఎల్ బెట్టింగ్, జూదం, మట్కా వంటి అక్రమ కార్యకలాపాల వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ప్రజలకుఅవగా హనకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమ బెట్టింగ్ లేదా జూదం లేదా మట్కా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కర్నూల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9121101100 కు జిల్లా ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కర్నూల్ ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడం పోలీసుల ముఖ్య బాధ్యత అని, అందులో భాగంగా ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడం అత్యంత అవసరమని కర్నూలు ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, జిల్లాలో నేరాలను పూర్తిగా నియంత్రించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు




**కర్నూల్ క్రైమ్ న్యూస్.**

చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు దూరంగా ఉండండి. కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆది వారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# గుంతకందాలలో పోలీసుల కార్డెన్ సెర్చ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 12:**

నేరాల నియంత్రణలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరూం ఆదేశాల మేరకు వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గుంతకందాల గ్రామంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లను సోదా చేసి 20 క్వార్టర్ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరియైన ధృవపత్రాలు లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలను విధించారు. ట్రబుల్ మాంగర్లకు, రౌడీ షీటర్లకు ఎస్ఐ సురేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎవరైనా వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే, అటువంటి వ్యక్తులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మాదకద్రవ్యాలకు యువత బానిసలు కావడం వల్ల ఏర్పడే అనర్థాలు, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల ఒనగురే ప్రయోజనాలు, రోడ్డు భద్రత, తదితర అంశాలపై ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానితో వ్యక్తులు గ్రామాలలో సంచరించినట్లయితే, అటువంటి వ్యక్తులను వెంటనే గుర్తించి 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారాన్ని అందజేయాలని ఎస్సై సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బెస్ట్ ఒలింపియాడ్ ఆఫ్ ది ఇయర్ కు లక్ష్మీ గాయత్రి పాఠశాల ఎంపిక



**పాణ్యం ఏప్రిల్ 12 పల్లె వెలుగు:**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గాయత్రీ పాఠశాల బెస్ట్ ఒలింపియాడ్ ఆఫ్ ది ఇయర్ కు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేష్ బాబు అన్నారు.ఈ సంవత్సరం ఈ అబ్యాస్ అకాడమీ వారు నిర్వహించిన ఐఐటి ఒలింపియాడ్ నందు పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించినట్లు,మా డావ్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన దింబిగనాథ్ మరియు మూడో ర్యాంకు సాధించిన భవ్య శ్రీ మరియు శివ లను అభినందించారు. అలాగే అకాడమీ వారి నిర్వహించిన అన్ని ఒలింపియాడ్ పరీక్షలలో లక్ష్మీ గాయత్రి పాఠశాల ప్రతిభ చూపడంతో అకాడమీ ఈ అవార్డు అందజేసినట్లు సురేష్ బాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి ఇలాంటి అవార్డులకు ఎంపిక కావడం సంతోష్ దాయకంగా ఉందని అలాగే ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులను మరియు ర్యాంకులు సాధించిన విద్యార్థులను సురేష్ బాబు అభినందించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గుంటూరులో జరిగిన కార్యక్రమంలో డిఆర్డిఏ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి మరియు అపోస్మా డైరెక్టర్ తులసి ప్రసాద్ లు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు

-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.





పాణ్యం. ఎస్.కొత్తూరు. పల్లె వెలుగు. ఏప్రిల్ 12.

పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# చట్టసభలో మహిళ అడుగు -మానవాభివృద్ధికి ముందడుగు

పల్లె వెలుగు:

జనాభాలో సగం –ఆకాశంలో సగం అని మహిళల పట్ల నినాదాలు హోరు జోరు పెరిగిందే గాని పురుషులతో పాటు సమాన అభివృద్ధిలో మహిళా లోకం వెనుకబడి ఉంది.మహిళా సంక్షేమం పట్ల రాజకీయ పార్టీల మాటలు కోటలుదాటుతున్నాయి.రాజకీయాధికారానికి మహిళలను అంటరాని వారిగా చూసే పార్టీల దంద్వ వైఖరి మహిళలకు శాపంగా పరిణమించింది.రాజకీయ అధికారంలో స్త్రీలకు సమాన వాటా ఇవ్వడంకోసం మహిళా రిజర్వేషన్స్ చట్టంతో పరిపాలనకు న్యాయబద్ధత చేకూరుతుంది విధాన రచనలో ప్రజాహిత కార్యక్రమాల అమలులో నాణ్యత పెరుగుతుంది.78 సం" రాల స్వతంత్ర భారత్లో కొన్ని రాజకీయ కుటుంబాలకు సంపన్న వర్గాలకే నాయకత్వ అవకాశాలు పరిమితమైనవి.అలాకాకుండా విభిన్న నేపద్యానికి చెందిన సమర్థులకు బాధ్యతాయుతమైన స్థానంలోకి ఎదిగివచ్చేందుకు వీలు కల్పించాలి.అందుకు రిజర్వేషన్స్ ద్వారా మహిళా సాధికార సాధనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించే పార్టీలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్స్ బిల్లును ప్రజాస్వామిక స్ఫూర్తితో వ్యవహరించి మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధిని ప్రకటించాలి.ఇల్లు చక్కదిద్దే చేతులునేడు దేశాన్ని తీర్చి దిద్దాలి కుటుంబ భారం మోసే చేతులునేడు చట్టాలు చేయాలి.మహిళలు చట్టసభల గడప దాటాలి అవకాశాల బాటలో నడవాలి మహిళా రిజర్వేషన్స్ అనేది కేవలం సీటు కాదు ఆత్మగౌరవానికి దక్కిన అధికార పీఠం మహిళలు చట్టసభలకు చేరితే వివక్ష సంకెళ్లు తెగిపోతాయి.న్యాయం గొంతుక నినదిస్తుంది.అభివృద్ధి ఊపిరి పోసుకుంటుంది.ఆడపిల్లల చదువుకు ఆటంకం ఉండదు.మహిళలకు సత్వర న్యాయం సిద్ధిస్తుంది మహిళ రక్షణకు భయం ఉండదు.సుస్థిర నిర్ణయాలు జరుగుతాయి.అవినీతి రహిత సమాజంఏర్పడుతుంది.ప్రజాస్వామ్యాన్ని పరిహాసంపాలు చేస్తున్న పురుషాధిక్య సంస్కృతరూపుమాసి ప్రజా పనులు త్వరిత గతిన పూర్తి అవుతాయి.ఓర్పుసానుభూతితో నిర్ణయాలు తీసుకునే మహిళల సహజ శక్తి సామర్థ్యాలు సమాజ అభివృద్ధికి చోదక శక్తి లవుతాయనిపలు అధ్యయనాలు చాటుతున్నాయి.మహిళా రిజర్వేషన్స్ వల్లప్రగతి పురోగతి సమాజ హితం జరిగి భావితరాలకు భాగ్యోదయం సిద్ధిస్తుంది.చట్టసభల్లో మహిళలరిజర్వేషన్స్ మహిళా రక్షణ విద్యా వైద్య సంక్షేమ మెరుగైనచట్టాలు చేస్తారు .మహిళా ప్రాతినిధ్యం పెరగడం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది .లింగ వివక్ష తగ్గి మహిళలు స్వంత నిర్ణయాలుతీసుకునే శక్తి పొందుతారు.చట్టసభల్లో రిజర్వేషన్స్ తో మహిళా కోటలో సీటుతో పాటు సీటు వెనుక ఉన్నఅధికారం రావాలి .భర్త / తండ్రి చెప్పినట్లు ఆడే బొమ్మల కాకుండ తన గొంతు తనే వినిపించే బాధ్యత పెరగాలి.వారసత్వ రాజకీయాల వెలుగులో కాకుండా సామాన్య మహిళలకు సభలో చోటు దక్కాలి.రాజకీయ చైతన్యం ప్రతి గడపకు చేరాలి ముసుగులో ఉన్న నాయకత్వం బయటకు రావాలి.మహిళా రిజర్వేషన్లుఅంటే కేవలం అవకాశం కాదు.అది ఒక సామాజిక విప్లవం కావాలి.సమస్యల సుడిగుండంలో ఉన్నమహిళలకు చట్టసభలేధైర్యాన్నిచ్చే వేదికలు కావాలి.నిదులకేటాయింపులో వాటా ఉండాలి నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలకు అధికారం ఉండాలి.జనాభాలో సగభాగం సగం అవకాశం అన్న మాటకు అర్థం ఉన్న మహిళలు పాలనలో కూడా సగభాగమై వర్ధిల్లాలి.అక్షరాలే ఆయుధాలుగా ఆత్మవిశ్వాసమే కవచం కావాలి అప్పుడే మహిళాసంక్షేమం సంపూర్ణం భారత ప్రజాస్వామ్యం పరిపూర్ణం.మహిళా ప్రతినిధులు కుటుంబ సభ్యుల భర్త /తండ్రి నీడలో కాకుండా స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి.రాజకీయ నేపథ్యమున్న మహిళలకు కాకుండా సామాన్య మహిళలకు అవకాశం అందాలి పదవితో పాటు బడ్జెట్ పై పాలనపై అవగాహన నియంత్రణ ఉండాలి.అట్టడుగున ఉన్న అబలలకు అధికారం దక్కాలి రిజర్వేషన్స్ ఫలితాలు కొందరికి పరిమితమైతే సామాజిక న్యాయం అన్న మాటకు అర్థం?కులానికి ఓ కోటా గొడుగు కింద నీడలాబీసీ ఉప కులాల కోట ఉండాలి.అదే వారికి రక్షణ కవచం రక్షణ కవచం లాగా ఉన్న వారసత్వ రాజకీయాల గోడలు బద్దలు కావాలి. శ్రమజీవుల ఆడబిడ్డలు చట్టసభల్లో అడుగుపెట్టాలి .జనాభా లెక్కల ప్రాతిపదికన వాటా తేలాలి రావాలి మార్పు కులగణన సాగాలి ఎవరి వాటాఎంతో లెక్కలు తేల్చాలి.పాలనలో బహుజన మహిళా ప్రాతినిధ్యం పెరగాలి.కోటా లో ఉపకోటా చేర్చినపుడే మహిళా రిజర్వేషన్స్ పరిపూర్ణంఅప్పుడే ప్రజాస్వామ్యం సంపూర్ణం.మహిళలకు చట్టసభ టికెట్ల కేటాయింపులో పంపిణీలో సామాజిక న్యాయ జరగాలి.ప్రజాస్వామ్యం వెలగాలి.ఒకరికి చేతిలో అధికారం ఇంకొకరి చేతిలో ఆశలు వద్దు అందరికి సమాన గౌరవం సగభాగం వాటా ముద్దు అపుడే మహిళా రిజర్వేషన్స్ ఒక చారిత్రిక విజయం అపుడే వికసిత్ భారత్ లక్ష్య సాకారం



కావాలంటే జనాభాలో సగభాగం ఉన్న మహిళలు పాలన నిర్ణయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి.మహిళా రిజర్వేషన్స్ చట్టంవస్తే సరిపోదు చైతన్యం రావాలి.సామాజిక వర్గాల్లో మార్పు రావాలి.రిజర్వేషన్స్ ఫలాలు కేవలం పైన ఉన్నవారికే కాదు బహుజన గుమ్మం వరకు చేరాలి.బీసీ ఉప కోటా కోట్లాదిమందిమహిళా రాజకీయ ఉనికికి నిదర్శనంరిజర్వేషన్స్ తరతరాల అణిచివేతకు ముగింపు పలకాలి.అణగారిన వర్గాల ఆత్మగౌరవ జెండా ఎగరాలి.మహిళలు అలంకార ప్రాయం కాదు చట్టాలు శాసించే చైతన్య కిరణాలు కావాలి.బీసీ ఉప కోటా ఆది సంఖ్య కాదు సకల జనుల సార్వభౌమత్వానికి దారి దీపం కావాలి.జనాభాకు తగ్గట్లు పాలనలో మహిళలను భాగస్వాములను చేసి దేశాన్ని పీడిస్తున్న పలు వ్యవస్థాగత సామాజిక సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం.(చట్ట సభల్లో స్థానాల సంఖ్యను పెంచి33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్స్ చేస్తూ 2029 నుండి దాన్ని అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెడుతున్న సందర్భంగా రాసిన కవిత)నేదునూరి కనకయ్య అధ్యక్షులు 1)తెలంగాణ ఎకనామిక్ ఫోరం 2)మాజీ ఎస్ ఎస్ ఎస్ అధికారి 3)తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం 4)తెలంగాణ వికాస వేదిక.5) రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డ్ గ్రహీత 6) ఉత్తమ ఆర్థికవేత్త అవార్డ్ గ్రహీత కరీంనగర్

# డోన్‌లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభం

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ఆదివారం సందడిగా మారింది. క్రీడా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్-14 జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ క్రీడా పోటీలకు డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా, క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కబడ్డీ వంటి దేశీయ క్రీడలు మన భారతీయ సంస్కృతిని, వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని, ఇలాంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం, ఓర్పు, క్రమశిక్షణ మరియు జట్టు తత్వం పెరుగుతాయని తెలిపారు.జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో డోన్ నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన అండర్-14 బాలబాలికల జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నాయి. ప్రారంభ మ్యాచ్‌ల్లో క్రీడాకారులు ప్రదర్శించిన నైపుణ్యం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో క్రీడా భారతి నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.ది

# నియోజకవర్గవ్యాప్తంగా సందడి చేసిన ఎమ్మెల్యే కోట్ల: వరుస వివాహ వేడుకల్లో పాల్గొన్న జయసూర్య ప్రకాశ రెడ్డి





పల్లె వెలుగు - డోన్

డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి ఆదివారం నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు, ప్రజలతో మమేకమయ్యారు. డోన్ మండలంలోని తిమ్మాపురం గ్రామంలో జరిగిన వట్టివేళ్ల వారి వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో జరిగిన మల్లెపల్లె వారి పెళ్లి వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని పురాతన కొత్త బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఆయన సందడి చేశారు. ఆ తర్వాత పట్టణంలోని న్యూ మధు ఫంక్షన్ హాల్‌లో బాయిపల్లె గ్రామ సర్పంచ్ లింగన్న మనవరాలి వివాహ మహోత్సవానికి హాజరై, నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉడుములపాడు గ్రామ సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన కరణం వారి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. బీ. ఎరబాడు గ్రామంలో నిర్వహించిన కలుగొట్ల చింతామను వివాహ వేడుకలో పాల్గొని, కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు తమ ఇంటి శుభకార్యానికి స్వయంగా ఎమ్మెల్యే తరలిరావడం పట్ల ఆయా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌కే అడ్డు జన్మదిన వేడుకలు

10, ఏప్రిల్ పల్లె వెలుగు



మంత్రి దామోదర రాజనరసింహ గారి పర్సనల్ వీడియో క్రియేటర్ ఎస్‌కే అడ్డు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన స్నేహితులతో కలిసి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా తనపై చూపిన ప్రేమాభిమానాలకు ఎస్‌కే అడ్డు కృతజ్ఞతలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ గారు, త్రిష దామోదర్ గారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# వట్టిపల్లి పోలీస్ స్టేషన్ రోడ్డు భద్రతపై అవగాహన సరస్సు

వట్పల్లి ఏప్రిల్ 11 పల్లె వెలుగు

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై లవ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరై చురుకుగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల మద్యం సేవించి వాహనం నడపడంగురించి, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని ఎస్సై వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.



# హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో ఎత్తిపోతల పధకాలు వేగవంతంగా పూర్తి చేయాలి

**ఖరీఫ్ -2026 నాటికి పూర్తిగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్:12 పల్లె వెలుగు**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ , కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకాలు ఖరీఫ్ 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలోనీ తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హుజర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఎత్తిపోతల పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం , జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు.53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించారు. అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై కూడా వివరాలు తెలుసుకున్నారు. తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో 2,041 ఎకరాలకు సాగునీరు అందించనున్న బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో పాటు 3,200 ఎకరాలకు సాగునీరు అందించనున్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో3,500 ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయాన్నారు. ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు. ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో



ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయాన్నారు. ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు. ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయాన్నారు. ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు. ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం: మంత్రి సీతక్క

**రైతు సంక్షేమానికి ప్రజాప్రభుత్వం పెద్దపీట**

**మక్కల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**ఆర్థిక ఇబ్బందులున్నా రైతు హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**మల్లంపల్లి, ఏప్రిల్ 12 పల్లె వెలుగు**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదివారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మక్కల (మొక్కజొన్న) కొనుగోలు కేంద్రాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం గ్రామాల చెంతకే కొనుగోలు కేంద్రాలను తీసుకువస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్నదాతలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రుణమాఫీతో పాటు ఇతర రైతు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ధరకే అమ్ముకుని నష్టపోవద్దని మంత్రి కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని గన్నీ బ్యాగులు, రవాణా వసతి మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రామచంద్రపురం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో పంటను అమ్ముకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు తమ గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు కావడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ,



పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాల నిర్వహణ చేపట్టడం వల్ల పారదర్శకత పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా చూడటమే తమ బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మంత్రి తన పర్యటనను ముగించారు. రవాణా వసతి మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రామచంద్రపురం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో పంటను అమ్ముకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు తమ గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు కావడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ, పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాల నిర్వహణ చేపట్టడం వల్ల పారదర్శకత పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా చూడటమే తమ బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మంత్రి తన పర్యటనను ముగించారు.

# చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 12**



గూడూరు పట్టణం నందు గూడూరు తిమ్మగురుడు స్వామి జాతర సందర్భంగా స్థానిక చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు చైతన్య యూత్ తెలిపారు సాంస్కృతిక డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 14వ తేదీ మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు సైకిల్ సైకిల్ పోటీలు నిర్వహించనున్నారు సైకిల్ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కొత్త సైకిల్ రెండవ బహుమతి నగదు ఇవ్వబడును అదే రోజు 9 గంటలకు పరుగు పందెంగలదు గెలుపొందిన వారికి మొదటి రెండవ బహుమతులుగా నగదు తో పాటు సీల్డు బహుకరించబడును 15వ తారీఖున బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు బ్యాలెన్స్ మోటార్ సైకిల్ పందాలు గెలుపొందిన వారికి మొదటి మరియు రెండో బహుమతులకు నగదుతో పాటు సీల్డ్ లు బహుకరించబడును అదే బుధవారం సాయంత్రం ఆరు గంటలకు మిమిక్రీ మరియు సాంస్కృతిక చిన్నపిల్లల డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర గల పాత పోలీస్ స్టేషన్ ముందు నిర్వహించనున్నారు ఈ పై కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా అందరూ అలరించి ఆదరించాలని గత 35 సంవత్సరాలుగా చైతన్య యూత్ వారి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆలయ నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 12**

గూడూరు పట్టణంలోని శ్రీ తిమ్మ గురుడు స్వామి నూతన ఆలయ కమిటీ చైర్మన్గా ఆదివారం ప్రభాకర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు అదేవిధంగా కమిటీ సభ్యులుగా జంగం విజయలక్ష్మి చింతకాయల గిరినాథరెడ్డి శ్రీనివాసులు కొండలమ్మ రామేశ్వరమ్మ సావిత్రి శ్రీనివాసులను తిమ్మ గురుడు స్వామి ఆలయ క్లర్కు మురళి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ తిమ్మ గురుడు స్వామి జాతరను పురస్కరించుకొని అనేక సాంగ్ స్కృతిక కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే స్వామివారి రథోత్సవానికి తిలకించేందుకు వచ్చే భక్తులను అవసరమగు సదుపాయాలు కలిగిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజనేయులు వెంకటేశ్వర్లు బుడం గిలి షాషావలి కర్ణ బాబు మద్దిలేటి నాయుడు గిడ్డయ్య శ్రీను తదితరు పాల్గొన్నారు.

# అడ్డమైన మొక్కలను తొలగించాలి





**కోసిగి, ఏప్రిల్ -12 (పల్లెవెలుగు):**

వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన మరియు ఉప రహదారులలోని మలుపుల వద్ద గుంపులుగా పెరిగిన చెట్లు, పొదలు మరియు ఇతర అడవి వృక్షావరణం కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాలను గుర్తించడం జరిగింది. ముఖ్యంగా బ్లైండ్ కర్వ్ (దీశ్రీఅఅ౧ జబతీజవం) మరియు నారో రోడ్ల వద్ద ఈ సమస్య ఎక్కువగా కనిపించడంతో, ప్రయాణికుల భద్రతకు ముప్పుగా మారుతున్నది. అట్టి ప్రమాదావకాశాలు ఉన్న ప్రదేశాలలో రోడ్డు విజిబిలిటీ మెరుగుపరచడం మరియు రహదారి భద్రతను పెంపొందించడం లక్ష్యంగా జీజదీ యంత్ర సహాయంతో చిన్నచిన్న చెట్లు, పొదలు మరియు అడ్డంకిగా ఉన్న మొక్కలను తొలగించే చర్యలు చేపట్టడం జరుగుచున్నది. ఈ చర్యల వల్ల రహదారులపై వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించి, ప్రమాదాల నివారణకు దోహదపడుతుంది. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించబడుతూ, అవసరమైన ప్రదేశాలలో మరింత శుభ్రపరిచే పనులు చేపట్టి ప్రజల భద్రతను కాపాడుటకు చర్యలు తీసుకుంటున్నాము.

# ఇంటర్ ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ 2 ర్యాంకు సాధించిన నంద్యాలజిల్లా విద్యార్థిని

**నంద్యాల జిల్లా గడివేముల మండలం**



కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. నిజం నిప్పులాంటిది.. అది అబద్ధపు పొరలను చీల్చుకుంటూ బయటకు రాక తప్పదు. నిన్నటి వరకు కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని ఎద్దేవా చేసి, 'లక్ష కోట్లు గంగలో కలిశాయి' అంటూ గొంతు చించుకున్న కాంగ్రెస్ నాయకులు, నేడు అదే ప్రాజెక్టు పునరుద్ధరణపై హుటాహుటిన సమీక్షలు నిర్వహించడం చూస్తుంటే.. రాజకీయ నాటకాలు ఏ స్థాయికి చేరాయో అర్థమవుతున్నది. తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. నిజం నిప్పులాంటిది.. అది అబద్ధపు పొరలను చీల్చుకుంటూ బయటకు రాక తప్పదు. నిన్నటి వరకు కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని ఎద్దేవా చేసి, 'లక్ష కోట్లు గంగలో కలిశాయి' అంటూ గొంతు చించుకున్న కాంగ్రెస్ నాయకులు, నేడు అదే ప్రాజెక్టు పునరుద్ధరణపై హుటాహుటిన సమీక్షలు నిర్వహించడం చూస్తుంటే.. రాజకీయ నాటకాలు ఏ స్థాయికి చేరాయో అర్థమవుతున్నది. మేడిగడ్డ బరాజ్ వద్ద తలెత్తిన చిన్న సాంకేతిక లోపాన్ని భూతద్దంలో చూపి, తెలంగాణ జీవనాడిని నిర్వీర్యం చేయాలని చూసిన కుట్రల తెర నేడు వీడింది. రాజకీయంగా కేసీఆర్ గారిని ఎదుర్కోలేక, తెలంగాణను గర్వకారణమైన కాళేశ్వరాన్ని బద్నాం చేయాలని చూసిన వారికి ఇప్పుడు కాలమే సమాధానం చెప్తున్నది. అబద్ధాల పునాదులను వాస్తవాల సాక్ష్యాలు పెకిలిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బరాజ్ వద్ద ఒకట్రెండు పిల్లర్లు కుంగితే, ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అదొక పనికిరాని కట్టడమని కాంగ్రెస్ నేతలు ఊరూవాడా దుష్ప్రచారం చేశారు. ఆ పిల్లర్లు కుంగడం వెనుక కుట్రలు ఉన్నాయని కూడా అనుమానాలు ఉన్నాయి. అయితే వాస్తవం ఏమిటి? వందల టీఎంసీల నీటిని ఎత్తిపోసి, బీడు పడిన తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఈ అద్భుత నిర్మాణం నేటికీ పటిష్టంగానే ఉన్నది. మేడిగడ్డలో చిన్న సమస్య వస్తే దానిని యుద్ధ ప్రాతిపదికన సరిచేయాల్సింది పోయి, దాన్ని రాజకీయ పెట్టుబడిగా మార్చుకోవాలని చూడటం దురదృష్టకరం. నేడు జూబ్లీహిల్స్ నివాసంలో కూర్చుని సీఎం రేవంత్‌రెడ్డి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారంటేనే అర్థం.. కాళేశ్వరం పటిష్టంగా ఉన్నదనే వాస్తవం వారికి తెలుసు. ఇన్నాళ్లు మాట్లాడినవన్నీ వట్టి బూటకపు మాటలు. కేవలం రాజకీయ కక్షతోనే బురద చల్లారని వారి చర్యలే నిరూపిస్తున్నాయి. కేసీఆర్ దార్శనికతతో తెలంగాణకు జీవనాడి లాంటి ప్రాజెక్టును నిర్మించారు. కానీ 'లక్ష కోట్లు వృథా' అని ఊదరగొట్టిన వారు, ఇప్పుడు అదే ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇవ్వకపోతే తెలంగాణ ఎండిపోతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆలస్యంగా అర్థం చేసుకున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ భండారం జనాలకు అర్థమైంది. కాళేశ్వరం ప్రాధాన్యతను కాంగ్రెస్ పాలకులు గుర్తించకతప్పని పరిస్థితి ఏర్పడింది. కేసీఆర్ అద్భుత విజన్‌పై విషం చిమ్మిన కాంగ్రెస్ సంకుచిత రాజకీయనేతలు, కుహనా మేధావులు ఇప్పుడేం చెప్తారో మరి! ప్రజల తరఫున ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు: కాళేశ్వరం నిజంగానే 'కూలేశ్వరం' అయితే, ఇప్పుడు వందల కోట్ల నిధులతో మరమ్మతులు చేసి ఏం సాధిస్తారు? వృథా అని ప్రచారం చేస్తున్న నిర్మాణాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ఎందుకు తహతహలాడుతున్నారు? ఎన్నికల ముందు చేసిన విషప్రచారం కేవలం ఓట్ల కోసమేనని మీ తాజా ఆదేశాలు నిరూపించడం లేదా? అన్నం పెట్టే ప్రాజెక్టులపై విషం చిమ్మడం భావ్యం కాదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం తెలంగాణ రైతన్నల ఆత్మగౌరవ ప్రతీక. తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా మార్చడానికి రూపుదిద్దుకున్న ఆధునిక దేవాలయం. అధికారం కోసం అబద్ధాలు ఆడవచ్చు కానీ, అభివృద్ధిని ఆపలేరు. తెలంగాణ ప్రజలు అంతా గమనిస్తున్నారు. ఇప్పటికైనా రైతులకు నీళ్లు అందించడంపై దృష్టి పెట్టండి. అబద్ధాల కోటలు కూలిపోయాయి.. నిజం నిలకడ మీద తేలింది. కాంగ్రెస్ మోసాల పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తెలంగాణను అన్నపూర్ణగా మార్చే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం మానుకోవాల్సిన అవసరమున్నది.

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కేసముద్రం, ఏప్రిల్ 12



కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ పొందడానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువడానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న విద్యార్థులకి ఏప్రిల్ 19 ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పరిమి నవీన్ మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను తెలంగాణఎంఎస్.సిజిజి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చన్నారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే ముందు తమ ఆధార్ కార్డులతో హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.



# గ్రామీణ ఆవిష్కరణకు నూతన రూపం

ఏప్రిల్:12 పల్లె వెలుగు

ఇప్పటి ప్రపంచంలో బిజినెస్ చేయాలంటే పెద్ద పెట్టుబడి, అధిక చదువు, మార్కెటింగ్ పరిజ్ఞానం అవసరమనే భావన చాలామందిలో ఉంది. కానీ "ఒక్కో బుర్రకు ఒక్కో రకమైన ఐడియా" అన్నట్లు, సాధారణ ఆలోచనతోనే అసాధారణ మార్పులు తీసుకురావచ్చు. అలాంటి వినూత్న ఆలోచనకు చక్కటి ఉదాహరణగా నిలిచింది తెలంగాణలోని మారుమూల గ్రామం గుమ్మడవెల్లిలో జరిగిన "వాట్సాప్ చింతపండు బిజినెస్". మొదట గ్రామ సమాచారాన్ని అందరికీ చేరవేయడానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. గ్రామంలో జరిగే కార్యక్రమాలు, అత్యవసర సమాచారం, ప్రభుత్వ పథకాలు వంటి విషయాలను పంచుకోవడం ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశం. కానీ కాలక్రమేణా ఈ గ్రూప్ వినియోగం ఒక కొత్త దిశలోకి మళ్లింది. గ్రామస్తులలో ఒకరు తమ ఇంట్లో ఉన్న చింతపండును అమ్మకానికి పెట్టాలని నిర్ణయించుకుని, అదే గ్రూప్‌లో పోస్ట్ చేశారు. మొదట ఇది ఒక చిన్న ప్రయత్నంగా కనిపించినా, దానికి వచ్చిన స్పందన అద్భుతం. గ్రామంలోని ఇతరులు కూడా తమ వద్ద ఉన్న పంటలు, ఇంటి ఉత్పత్తులు, అవసరమైన వస్తువులను అదే గ్రూప్ ద్వారా కొనుగోలు, అమ్మకాలకు ఉపయోగించడం ప్రారంభించారు. ఇలా ఒక సాధారణ సమాచార వేదిక, స్థానిక మార్కెట్‌గా మారింది. ఈ విధానం వల్ల మధ్యవర్తుల అవసరం తగ్గింది. రైతు లేదా విక్రేత నేరుగా వినియోగదారుని చేరుకోగలిగాడు. దీనివల్ల ధరలు కూడా సమంజసంగా ఉండి, ఇరువురికీ లాభదాయకంగా మారింది. ముఖ్యంగా గ్రామీణ మహిళలు, వృద్ధులు, చదువు తక్కువ ఉన్నవారు కూడా ఈ విధానం ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని పొందే అవకాశం పొందారు. ఇటీవలి కాలంలో ఏఐ (కృత్రిమ మేధస్సు) రాకతో మార్కెటింగ్ రంగంలో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అనేక సంప్రదాయ మార్కెటింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయని భావిస్తున్న సమయంలో, ఇలాంటి స్థానిక మరియు సృజనాత్మక వ్యాపార నమూనాలు ఒక కొత్త ఆశను చూపిస్తున్నాయి. టెక్నాలజీని కేవలం వినోదానికి మాత్రమే కాకుండా, ఉపాధి అవకాశాల కోసం కూడా ఉపయోగించుకోవచ్చని ఈ ఉదాహరణ స్పష్టంగా తెలియజేస్తుంది. వాట్సాప్ చింతపండు బిజినెస్ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది బిజినెస్ చేయడానికి పెద్ద వేదికలు, భారీ పెట్టుబడులు అవసరం లేదు; అవసరమైంది కేవలం ఒక మంచి ఆలోచన, దాన్ని అమలు చేయాలనే ధైర్యం. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆవిష్కరణలు పెరిగితే, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, యువతకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయి. మనం ఏమీ చదువుకున్నాం అన్నది ముఖ్యం కాదు కానీ మన బుర్ర ఎంత వాడుతున్నాం అన్నదే ముఖ్యం!! మీ ఆలోచనకు మరోసారి అభినందనలు.. ఈ వార్త దేశవ్యాప్తంగా వ్యాపించేలా చేస్తుంది అని ఆశిస్తున్నాను.

# దారిచూపిన 'పోరుబాట'

ఏప్రిల్:12 పల్లె వెలుగు



నిర్మల్ జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతం పెంబి మండలం. దశాబ్దాలుగా ఇక్కడి గిరిజన గూడాలు అభివృద్ధికి దూరంలో, పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. ప్రాథమిక హక్కుల కోసం కూడా పోరాడాల్సిన దుస్థితి నెలకొన్న తరుణంలో గతనెలలో సీపీఐ(ఎం) చేపట్టిన 75 కిలోమీటర్ల పాదయాత్ర ఈ ప్రాంతానికి ఊరటనిస్తోందని చెప్పక తప్పదు. "పోరాడితేనే పరిష్కారం" అన్న నినాదంతో సాగిన ఈ యాత్ర, నేడు అధికార యంత్రాంగాన్ని కదిలించేలా చేసింది. యాపాగూడెం నుండి నిర్మల్ వరకు సాగిన ఈ పాదయాత్రలో నాయకులు ప్రతి గూడెం తిరుగుతూ ప్రజా సమస్యలను తలకెత్తుకున్నారు. తాగునీరు, వైద్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కోసం అధికారులు చూపుతున్న ఉదాసీనతను జిల్లా కేంద్రం సాక్షిగా ఎండగట్టారు. ఈ పోరాట సెగ తాజాగా ప్రభుత్వ యంత్రాంగం లో చలనం తెచ్చి, వరుస విజయాలకు దారితీసింది. ఈ పాదయాత్ర ఫలితంగా తాజాగా మూడు ప్రధాన సమస్యలు పరిష్కార మార్గానికి రావడం ప్రజా పోరాటానికి దక్కిన గౌరవంగా భావించవచ్చు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్ లేక గిరిజనులు గాలిలో దీపాల్లా బతుకుతున్న దుస్థితిని పాదయాత్ర బృందం బలంగా వినిపించింది. దీంతో స్పందించిన ప్రభుత్వం, తాజాగా మెడికల్ ఆఫీసర్‌ను నియమించింది. రావిగూడ గ్రామంలో మూలన పడ్డ మిషన్ భగీరథ ట్యాంకును పాదయాత్ర తర్వాతే అధికారులు పట్టించుకున్నారు. నీటి సరఫరాను పునరుద్ధరించారు. గిరిజన మహిళల నీటి కష్టాలు తీరడంతో ఆ గూడాల్లో కాస్త ఉపశమనం కలిగింది. రాముగూడలో కూడా ప్రజల దాహార్తిపై అధికారులను నిలదీయగా.ప్రస్తుత సమస్యలు పరిష్కారమయినా, ఇవి కేవలం ఆరంభం మాత్రమే. అడవి బిడ్డల సంపూర్ణ అభివృద్ధికి ఇంకా అనేక అడ్డంకులు ఉన్నాయి. ప్రధానంగా దోత్తి వాగు, కడం వాగులపై వంతెనలు లేక వర్షాకాలంలో పెంబి మండలం బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతోంది. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా, అటవీ శాఖ అనుమతుల పేరుతో గృహ నిర్మాణాలను అడ్డుకోవడం గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. పట్టాలు పొందిన భూములకు రైతుబంధు వంటి పథకాలు, సత్తుగూడ గ్రామ పునరావాసం వంటి అంశాలు ఇంకా పరిష్కారానికి నోచుకోవాల్సి ఉంది. పెంబి మండల ఆదివాసీల పోరాటం నేటి తరానికి ఒక గొప్ప సందేశం ఇస్తోంది.

# ఎల్లంపల్లి వేరు కాదు –కాళేశ్వరంలో భాగమే

ఏప్రిల్:12 పల్లె వెలుగు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నపూర్ణ, రంగానాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ జలాశయాల నుంచి విడుదలయ్యే నీళ్లు కాళేశ్వరం నీళ్లు కావు..అవి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు అనేది ఒక దుష్ప్రచారం మాత్రమే. ఈ ప్రశ్న ఇప్పటిది కాదు..పాతదే. కాళేశ్వరం ప్రాజెక్టు అందిస్తున్న ఫలితాలను గుర్తించడం ఇష్టంలేక చేస్తున్న కువిమర్శలు తప్ప వేరు కాదు. ఈ కువిమర్శలకు గతంలోనే అనేకసార్లు వివరణలు ఇచ్చి ఉన్నాను. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నపూర్ణ, రంగానాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ జలాశయాల నుంచి విడుదలయ్యే నీళ్లు కాళేశ్వరం నీళ్లు కావు..అవి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు అనేది ఒక దుష్ప్రచారం మాత్రమే. ఈ ప్రశ్న ఇప్పటిది కాదు..పాతదే. కాళేశ్వరం ప్రాజెక్టు అందిస్తున్న ఫలితాలను గుర్తించడం ఇష్టంలేక చేస్తున్న కువిమర్శలు తప్ప వేరు కాదు. ఈ కువిమర్శలకు గతంలోనే అనేకసార్లు వివరణలు ఇచ్చి ఉన్నాను. అయినా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మళ్లీ మళ్లీ అటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉన్నారు. ఈ ప్రాజెక్టుపై విమర్శకులు మళ్లీ ఈ చర్చను లేవనేత్తినందున వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి? మహారాష్ట్రలో ఎగువ గోదావరి సబ్ బేసిన్‌లో నిర్మించిన జైక్వాడి డ్యామ్ నుంచి వస్తాయి. మరి మనం ఎందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీళ్లు అంటాం? జైక్వాడి డ్యామ్ నీళ్లు అనొచ్చుకదా! అట్లా ఎందుకు అనం అంటే.. ఆ ప్రాజెక్టు పరిధి దాటి, నదిపై మరో ప్రాజెక్టు కట్టినప్పుడు, ఆ ప్రాజెక్టుకు ఒక పేరు పెట్టుకుంటాం కనుక అక్కడ నుంచి సరఫరా అయ్యే నీటిని ఆ ప్రాజెక్టు పేరుతోనే పిలుస్తాం. ఇదే సూత్రం కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా వర్తిస్తుంది. అన్నపూర్ణ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించినవే. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు వేరుగా నిర్మించిన జలాశయాలు అయినప్పటికీ అవి కాళేశ్వరం వ్యవస్థలో విడదీయరాని భాగంగా మారాయి. ఈ రెండూ కూడా కాళేశ్వరం వ్యవస్థలో కీలకమైన బ్యాలెన్సింగ్ జలాశయాలుగా మారిపోయిన సంగతి ప్రాజెక్టు విమర్శకులు గురించకపోవడం శోచనీయం. కాళేశ్వరం కాకుండా ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించినా ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు ఆ ప్రాజెక్టులో భాగం అయ్యేవి కావా? అప్పుడు కూడా ఈ విమర్శకులు ఆ నీళ్లను ఎల్లంపల్లి నీళ్లు అనేవారా? లేక ప్రాణహిత–చేవెళ్ల నీళ్లు అనేవారా జలసంఘం కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి లభ్యత 240 టీఎంసీలుగా పేర్కొన్నది. ఇందులో గోదావరి నుంచి ఎత్తిపోసుకొనే నీరు 195 టీఎంసీలు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో లభ్యమయ్యే నీరు 20 టీఎంసీలు, ఆన్‌లైన్ చెరువుల పరీవాహక ప్రాంత నీటి లభ్యత 10 టీఎంసీలు, ఆయకట్టు ప్రాంతంలో లభ్యమయ్యే భూగర్భ జలాలు 25 టీఎంసీలు, మొత్తం 250 టీఎంసీలు. ఆవిరి నష్టాలు 10 టీఎంసీలు తీసివేస్తే నికరంగా లభ్యమయ్యే నీరు 240 టీఎంసీలు. ఇందులో నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతిపాదించిన నీటి వినియోగం ఇలా ఉన్నది. కొత్త ఆయకట్టుకు (18.25 లక్షల ఎకరాలు) సాగునీరు–134.5 టీఎంసీలు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు, వరద కాలువ, ఆయకట్టు స్థిరీకరణ (18.82 లక్షల ఎకరాల్లో మొత్తంగా 25% నీటి కొరతను పరిగణించి)–34.5 టీఎంసీలు, హైదరాబాద్ నగరానికి నీటి సరఫరా30 టీఎంసీలు, దారిపొడుగునా గ్రామాలకు తాగునీరు10 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు16 టీఎంసీలు, ఆవిరి నష్టాలు12 టీఎంసీలు, మొత్తం 237 టీఎంసీలు. ఈ వాస్తవాలను గమనిస్తే..ఎల్లంపల్లి వద్ద లభ్యమయ్యే 20 టీఎంసీల నీరు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమేనని తెలిసిపోతుంది. కేంద్ర జలసంఘం ఆమోదించిన ఈ గణాంకాలను చూసిన తర్వాత కూడా వీరి కండ్లు తెరుచుకోకపోతే ఇక ఎవరైనా చేసేదేమీ ఉండదు. వారి అజ్ఞానానికి చింతించడం తప్ప. ఇకపోతే..ముందు వివరించిన విధంగా నదిపై ఒక ప్రాజెక్టు పరిధి దాటి మరో ప్రాజెక్టు కట్టినప్పుడు కచ్చితంగా కొత్తగా కట్టిన ప్రాజెక్టు పేరుతోనే పిలుస్తాం. కనుక కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన రిజర్వాయర్ల నుంచి విడుదలయ్యే నీళ్లను కాళేశ్వరం నీళ్లు అనే అంటాం తప్ప ఎల్లంపల్లి నీళ్లు అనడానికి లేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి సరఫరా అనేది మూడు విధాలుగా జరుగుతుంది. ఈ అంశాన్ని కూడా గతంలో అనేకసార్లు వివరించాం. మొదటిది శ్రీరాంసాగర్‌కు వరద వచ్చినప్పుడు వరద కాలువ ద్వారా మిడ్‌మానేరుకు, కాకతీయ కాలువ ద్వారా దిగువ మానేరు చేరతాయి. ఇవి పోగా ఇంకా వరద ఉంటే గేట్ల ద్వారా నదిలోకి వదులుతారు. అవి ఎల్లంపల్లికి వెళ్తాయి. ఎల్లంపల్లి నిండితే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు వెళ్తాయి. ఆ తర్వాత తుపాకులగూడెం ద్వారా పోలవరానికి వెళ్తాయి. శ్రీరాంసాగర్‌కు కనీసం మూడేండ్లకు ఒకసారైనా వరద వచ్చే అవకాశం ఉన్నదని గత 25 ఏండ్ల వరద చరిత్ర చూస్తే తెలుస్తున్నది. శ్రీరాంసాగర్‌కు వరద వచ్చిన స్థితిలో కాళేశ్వరం లింక్–1 పంపులు (మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి), లింక్–2 పంపులు (ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు) తిప్పే అవసరం రాదు. ఇక రెండో స్థితి..శ్రీరాంసాగర్‌కు వరద రాకున్నా ఎల్లంపల్లికి కడెం నది నుంచి, శ్రీరాంసాగర్–ఎల్లంపల్లి మధ్య ఉన్న పరీవాహక ప్రాంతం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్నది. ఈ స్థితిని వర్షాకాలంలో ప్రతీ ఏటా చూస్తాం. ఈ స్థితిలో కాళేశ్వరం లింక్–1 పంపులు తిప్పే అవసరం రాదు. ఎల్లంపల్లి నుంచే లింక్–2 పంపులు తిప్పి నీటిని మిడ్‌మానేరుకు చేరవేయడం, అక్కడి నుంచి ఎగువకు కొండపోచమ్మ సాగర్ దాకా ఎత్తిపోయడం, దిగువ మానేరుకు, అక్కడి నుంచి కాకతీయ కాలువ ద్వారా శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండో దశ ఆయకట్టుకు నీటి సరఫరా, పునరుజ్జీవన పథకం ద్వారా శ్రీరాంసాగర్ జలాశయానికి నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది. ఇక మూడోది.. పై రెండుచోట్ల నీటి లభ్యత లేని సందర్భాల్లో మాత్రమే లింక్–1, లింక్–2 పంపులను తిప్పవలసిన అవసరం ఏర్పడుతుంది. ఎన్నో నెలలు, ఎన్నో వందల గంటలు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఆర్ విద్యాసాగర్‌రావు, ఇతర విశ్రాంత ఇంజనీర్లతో మేథోమధనం జరిగిన తర్వాతనే ప్రాజెక్టు ఒక స్వరూపం సంతరించుకొన్నది. అందుకు నేను ప్రత్యక్ష సాక్షిని. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు, వరద కాలువ ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు స్థిరీకరణ అన్నది కాళేశ్వరం ప్రాజెక్టు ప్లానింగ్‌లో ఒక ముఖ్యమైన అంశం. ఈ ఇరిగేషన్ ప్లానింగ్‌ను కేంద్ర జల సంఘం కూడా ఆమోదించింది. స్థిరీకరణకు నీటి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ వాస్తవాలు తెలియనివారే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలకు పూనుకొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, టూరిజం, పట్టణాభివృద్ధి, పర్యావరణం, దేశీయ జల రవాణా, ఆయకట్టు స్థిరీకరణ..తదితర రంగాలను ప్రభావితం చేసి తెలంగాణ సమగ్ర వికాసానికి దోహదం చేసే ఒక ప్రగతి రథంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ 2019 నుంచి 2023 మొత్తం 20,33,572 ఎకరాలకు (కొత్త + స్థిరీకరణ కలిపి) విజయవంతంగా నీటిని అందించింది. ఇందులో కొత్త ఆయకట్టును సృష్టించడంతో పాటు



శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవ దశ ఆయకట్టుకు, నిజాంసాగర్ ఆయకట్టుకు కలిపి 17 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరించడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఉన్న చారిత్రక కరవులను, వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా నిర్మూలించడంలో కాళేశ్వరం దోహదం చేసింది.కాళేశ్వరం కారణంగా తెలంగాణ వ్యవసాయం చారిత్రాత్మక వృద్ధి సాధించింది. మొత్తం పంట దిగుబడి 1.07 కోట్ల టన్నుల (2013–14) నుంచి 4.65 కోట్ల టన్నుల (2022–23)కు పెరిగింది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. వరి ఉత్పత్తి 2014లో 68 లక్షల టన్నుల నుంచి 2023 నాటికి 2.70 కోట్ల టన్నులకు పెరిగింది. సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుంచి 2.20 కోట్ల ఎకరాలకు భారీగా విస్తరించింది. ఇటీవల భారత ప్రభుత్వం 2025–26 సంవత్సరానికి విడుదల చేసిన జాతీయ ఆర్థిక సర్వేలో ఈ వాస్తవాన్ని గుర్తించి ఈ కింది విధంగా నమోదు చేసింది.కాళేశ్వరంలో భారీ జలాశయాలు నిర్మించిన కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలాల మట్టం సగటున 5.36 మీటర్లు పెరిగినట్టు భూగర్భ జల శాఖ వెల్లడించింది. కాళేశ్వరంలో భారీ జలాశయాల నిర్మాణం జరిగినందున మంచినీటి చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మత్స్య శాఖ గణాంకాల ప్రకారం..2016–17లో 1,93,732 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. వాటి విలువ రూ.1,356.61 కోట్లు. 2021–22లో చేపల ఉత్పత్తి 3,49,000 మెట్రిక్ టన్నులు. వాటి విలువ రూ.3,141 కోట్లు. నాలుగేండ్లలోనే రాష్ట్రంలో చేపల ఉత్పత్తి దాదాపు రెండు రెట్లు పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వ వర్గాలు గాని, ప్రాజెక్టు విమర్శకులు గాని ఈ బృహత్తర విజయాలను ఎట్లాగూ అంగీకరించరు. కానీ ప్రజలకు ఈ వాస్తవాలు అనుభవంలో ఉన్నవే. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల సాగు, తాగునీటి ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఉద్దేశించిన సమీకృత గోదావరి వ్యాలీ అభివృద్ధి పథకంగా నిలబడిన వాస్తవాన్ని ఎవరు కాదన్నా వాస్తవం మాత్రం అదే. ఇక్కడ మరో ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ 332 మీటర్లు, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ఎఫ్ ఆర్ఎల్ 557 మీటర్లు. అంటే శ్రీరాంసాగర్ కంటే మల్లన్నసాగర్ 225 మీటర్ల ఎక్కువ ఎత్తులో ఉన్నది. ఒకవేళ కాళేశ్వరంప్రాజెక్టు పంపింగ్ వ్యవస్థ లేకుండా 225 మీటర్ల ఎత్తుకు నీళ్లు ఎలా వస్తాయి? అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ 148 మీటర్లు, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ ఎఫ్ఆర్ఎల్ 618 మీటర్లు. అంటే ఎల్లంపల్లి కంటే కొండపోచమ్మసాగర్ 470 మీటర్లు ఎక్కువ ఎత్తున ఉంది. అలాంటప్పుడు నంది (223 మీ), గాయత్రి పంప్ (మిడ్ మానేరు (318 మీ), అన్నపూర్ణ (397 మీ), రంగనాయకసాగర్ (490 మీ), మల్లన్నసాగర్ (557 మీ), కొండపోచమ్మసాగర్ (618 మీ). వీటికి నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ వ్యవస్థ లేకుండానే ఆకాశమార్గాన ఏమైనా వస్తున్నాయా? ఈ విషయంలో విమర్శకుల వద్ద సమాధానం ఉందా? కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నవారు పై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అదే సమయంలో తెలంగాణ ప్రజలు ఈ విమర్శకుల దుష్ట ఆలోచనలపై ఒక కన్నేసి ఉండవలసిన అవసరం ఉన్నది. పాలను, నీళ్లను వేరు చేసి చూడగల చైతన్యాన్ని ప్రోది చేసుకోవాలి. లేనట్టయితే నష్టపోయేది తెలంగాణ రాష్ట్రం, ప్రజలు.

# శేరిలింగంపల్లి అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

శేరిలింగంపల్లి ఏప్రిల్ 12 పల్లె వెలుగు



సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పెండింగ్ పనులు మరియు 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంపై దృష్టి సారించిన కమిషనర్, 50 శాతానికి పైగా పూర్తయిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదిక సమర్పించాలని సూచించారు. అలాగే ఏప్రిల్ 15లోగా పూడికతీత పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పార్కులు మరియు క్రీడల విభాగానికి సంబంధించి అమీన్‌పూర్ పార్కు పనుల అవసరాన్ని సమీక్షించి, ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త స్టేడియాల నిర్మాణానికి అనువైన ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు సమర్పించాలని సూచించారు.

# ఖర్చులేని కేటాయింపులు ఎవరికోసం

**ఏప్రిల్:12 పల్లె వెలుగు**

తాము అధికారంలోకి వస్తే గత పాలన కంటే అద్భుతంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గిరిజనులను నమ్మించింది. బీఆర్ఎస్ రిజర్వేషన్ల పెంపు, తండాలను పంచాయతీలు చేయడం వంటివి చేసినా చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన పదిహేను రకాల హామీలవైపే గిరిజనం మొగ్గుచూపింది. అందుకే ఎస్టీ రిజర్వుడు స్థానాలతో పాటు గిరిజనులు గణనీయంగా ఉన్న మరో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించింది. అంతటి నమ్మకాన్ని ప్రదర్శించిన గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వారిలో తీవ్ర వ్యతిరేకతను, అసంతృప్తిని తీసుకొచ్చింది. ఇచ్చిన హామీలన్నీ ఆరు నెలల్లోపు అమలు చేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సాక్షిగా ప్రకటించింది. గత రెండేళ్లుగా హామీలను అమలు చేస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన నలభై లక్షల మంది గిరిజనుల ఆశలను వమ్ము చేసింది.మూడో ఏడాది బడ్జెట్‌లో సైతం తీవ్ర నిరాశను మిగిల్చింది. 2026-27బడ్జెట్‌ను ఆర్థిక శాఖమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గిరిజనులకు రెండు రకాల బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి. మొదటిది గిరిజన సంక్షేమానికి ఆ శాఖకు కేటాయించే బడ్జెట్ కాగా రెండోది మిగిలిన అన్నిశాఖలు గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన సబ్‌ప్లాన్ పేరుతో కేటాయింపులు చేస్తుంది. కానీ, గిరిజన సబ్‌ప్లాన్‌లో వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చేసినట్లు బడ్జెట్ పుస్తకాల్లో చూపినా అవి ఏమాత్రం గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి దోహదపడవు. ఆ నిధులు ఖర్చు చేయకుండా ఖర్చు చేసినట్లు ఆయా శాఖలు దొంగలెక్కలు చూపి అంకెల గారడీకి పాల్పడుతుంటాయి. గిరిజన సంక్షేమశాఖకు కేటాయించే నిధులే వాస్తవంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు అవుతుంటాయి. గిరిజన సబ్‌ప్లాన్ పేరును మార్చి గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధుల పేరుతో కేటాయింపులను చేస్తుంది. ఈ రెంటికీ కలిపి ప్రభుత్వం 2026-27బడ్జెట్‌లో 18,745 కోట్లు కేటాయించింది. ఇందులో గిరిజన సంక్షేమానికి 7,937 కేటాయింపులు చూపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేండ్లకాలంలో గిరిజన సంక్షేమశాఖకు కేటాయించే అరకొర నిధులను సైతం ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వ పాలనలో వేలకోట్లు గిరిజన నిధులు దారిమళ్లించి దోపిడీ చేసిందని



ఆరోపించిన కాంగ్రెస్ సైతం అదేవిధంగా అనుసరిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గిరిజన నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తామన్న ఆ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో హామీని పూర్తిగా విస్మరించింది. అందుకే గిరిజన సబ్‌ప్లాన్ గురించి ఇక్కడ ప్రస్తావించడం సమంజసం కాదు. సహజంగా బడ్జెట్‌లో సులభంగా దోపిడీ చేయడానికి దళిత, గిరిజన నిధులే ప్రాధాన్యతగా ప్రభుత్వాలు ఎంచుకుంటాయి. ఎందుకంటే, ఈ తరగతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పదవులు పోతాయనే భయంతో ప్రభుత్వాన్ని ప్రశ్నించరు, నిలదీయరనే ధీమానే ప్రధాన కారణం. దశాబ్దాలుగా గిరిజన సంక్షేమశాఖ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి దోహదపడుతూ వస్తోందనే గట్టి నమ్మకం గిరిజనుల్లో ఉన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన సంక్షేమశాఖ నిధులను లూటీ చేస్తూ జీవచ్ఛవంలా మారుస్తోందనే విమర్శలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ శాఖకు గత రెండు బడ్జెట్‌లలో కేటాయించిన నిధులు, ఖర్చు పరిశీలిస్తే అదే తేటతెల్లమవుతోంది. 2024-25లో రూ.3,298 కోట్లు, 2025-26లో రూ.6,866 కోట్లు, మొత్తం 10,158 కోట్లను కేటాయించగా ఇందులో కేవలం రూ.3,760 కోట్లు మాత్రమే ఖర్చు చేసి నట్టు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయి. మిగిలిన 6,398 కోట్లు నిధులు ఖర్చు చేయకుండా దారి మళ్లినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ నిధులు ఎక్కడికెళ్లాయి? అందరూ ఆరోపిస్తున్నట్లు బడా కాంట్రాక్టర్లకు చెల్లించిన వాటిలో ఇవి ఉన్నాయా? లేక కర్నాటక, బీహార్, రాష్ట్రాలతో పాటు జరగబోయే కేరళం ఎన్నికల కోసం లూటీ చేసిందా? ఎందుకంటే, కేటాయించిన నిధులకు, సవరించిన అంచనాలకు, ఖర్చు పెట్టిన లెక్కల్లో ఎక్కడా పొంతన లేదు. గత రెండేండ్లలో ఒక్క రూపాయి ఖర్చుచేయని ముఖ్యమైన పద్దులే గణనీయంగా ఉన్నాయి. దశాబ్దాలుగా గిరిజనులకు ఆర్థికంగా ఎంతగానో దోహదపడుతున్న ట్రైకార్ సంస్థకు ప్రస్తుత సర్కార్ అధికారంలోకి వచ్చిన మొదటి బడ్జెట్‌లో రూ.300 కోట్లు, తర్వాత బడ్జెట్‌లో మరో రూ.300కోట్లు మొత్తం 600 కోట్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. అందుకు ఆ రెండేండ్లలో యాక్షన్ ప్లానే లేదు, ఇక ఖర్చు ఎలా సాధ్యం? స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతంలోని యువతను ఆకర్షించేందుకు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి గతేడాది బడ్జెట్‌లో 360 కోట్లు కేటాయించింది. ఆన్‌లైన్‌లో వేలమంది గిరిజన యువత నుంచి తీసుకున్న దరఖాస్తుల్లో ఒక్కరికి కూడా చెల్లించలేదు. ఈ నిధులు ఎటు పోయాయో ప్రభుత్వం సమాధానం లేదు. కానీ, ప్రస్తుత బడ్జెట్‌లో 1310 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు 2017లో నాటి ముఖ్యమంత్రి పారిశ్రామిక ప్రోత్సాహ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి రెండు బడ్జెట్‌లలో 72.50 కోట్లను కేటాయిం చింది. ఈ నిధులు ఖర్చు చేయకపోగా 2023-24లో లబ్ధిదారులను ఎంపిక చేసింది.12.50 కోట్ల రూపాయల చెక్కులను సిద్ధం చేసి టోకెన్లు సైతం ఇచ్చి నేటికీ నిధులివ్వకుండా జాప్యం చేస్తోంది. గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పుల పేరుతో కేటాయించిన నిధుల్లోనూ యాభై శాతం కూడా ఖర్చు చేయడం లేదు. వారంతా గతేడాదికాలంగా స్కాలర్ షిప్‌లు, మెస్ ఛార్జీలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. గత మూడేళ్ల కాలంలో బెస్ట్ అవైలబుల్ పథకంలో పేద విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.55కోట్లను సైతం ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసిన ఫలితంగా కేవలం పది కోట్లను విడుదల చేసి చేతులు దులుపుకున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275(1) కింద ఐటీడీఏల అభివృద్ధికి కేటాయించిన 115కోట్లను సైతం సం పూర్ణంగా ఖర్చు చేయలేదంటే ఈ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉందో అర్థమవుతోంది. మేడారం జాతరకు రెండేళ్లలో 204 కోట్లు కేటాయించగా సగం నిధులే ఖర్చుచేసినట్టు, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తామని ప్రభుత్వమే చెప్పింది. నాగోబా జాతర, సేవాలాల్ జయంతి, కొమరం భీమ్ జయంతి వంటి గిరిజన జాతర లకు 2024లో రూ.7.45కోట్లు, 2025లో15 కోట్లు కేటాయించగా రెండు బడ్జెట్‌లలో కలిపి ఐదుకోట్లు మాత్రమే ఖర్చుచేసింది. గత రెండు బడ్జెట్‌లలో రూ. 6 వేలకోట్లకు పైగా గిరిజన నిధులు లూటీ చేసినట్లు పైలెక్కలే నిదర్శనం.



## సైబరాబాద్‌లో ముమ్మరంగా పూడికతీత పనులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 పల్లె వెలుగు**

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో పూడికతీత (డీసిల్టింగ్) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వర్షపు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా పారేలా చేయడంతో పాటు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి గాను రూ.18 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 72 పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. ఈ పనుల ద్వారా మొత్తం 217.41 కిలోమీటర్ల మేర కాలువల పూడికతీత చేపడుతున్నారు. ఇందులో 126.68 కిలోమీటర్లు యంత్రాల ద్వారా, 90.72 కిలోమీటర్లు మానవ వనరులతో పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వరకు 98.69 కిలోమీటర్ల మేర పూడికతీత పూర్తయి, మొత్తం పనుల్లో 49.46 శాతం పురోగతి నమోదైంది. జోన్ల వారీగా పురోగతి ఇలా ఉంది. శేరిలింగంపల్లి జోన్: 22 పనులు, రూ.8.14 కోట్ల వ్యయం, 76.37 కి.మీ.లో 48.35 కి.మీ. పూర్తి 67.55% పురోగతి కూకట్‌పల్లి జోన్: 23 పనులు, రూ.5.80 కోట్ల వ్యయం, 78.13 కి.మీ.లో 39.82 కి.మీ. పూర్తి 59.32% పురోగతి కుత్బుల్లాపూర్ జోన్: 27 పనులు, రూ.4.06 కోట్ల వ్యయం, 62.91 కి.మీ.లో 10.52 కి.మీ. పూర్తి 21.52% పురోగతి కాలువల నుంచి తీసిన పూడికను సమీపంలో కేటాయించిన ప్రదేశాల్లో ఎండబెట్టిన అనంతరం జవహర్‌నగర్ డంప్ యార్డుకు తరలించి శాస్త్రీయ విధానంలో నిర్వహిస్తున్నారు.అధికారుల పనుల ప్రకారం, ఏప్రిల్ 2026 చివరి నాటికి అన్ని పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్షాకాలంలోనూ, ఆ తర్వాత కూడా నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం కలగకుండా పనులను నిరంతరం కొనసాగించనున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యం నగరంలో వరద ముప్పును తగ్గించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన వెల్లడించారు. సమయానికి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వర్షాకాలాన్ని సాఫీగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కొల్చారం సర్పంచ్.దేవన్న గారి శేఖర్



**మెదక్ కొల్చారం ఏప్రిల్ 12 పల్లె వెలుగు**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఎన్ఆర్ఐజిఎస్ కింద మంజూరైన ఐదు లక్షల సిసి రోడ్డు పనులను పలువురు నాయకులు వార్డు మెంబర్లతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ దేవనగారి శేఖర్ .అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కెనరా బ్యాంకు నుండి స్కూల్ వరకు ఎన్.ఆర్.ఇ జీఎస్ కింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులమంజూరుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని గ్రామంలోని త్రాగునీటి సమస్య లేకుండా కొత్తగా 5 ఐదు బోర్లు ఫ్రెస్సింగ్ చేయించి మోటార్లు బిగించి తాగునీటి సమస్య తీర్చుతున్నామని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే బురదమయం గా రోడ్డుతో నాన్న ఇబ్బందులు పడేవారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రోడ్డును ప్రత్యేక దృష్టితో సిసి రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని ఆయన పేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన గారి శేఖర్ ఉప సర్పంచ్ కురంపల్లి రాణి గోపి వార్డు సభ్యులు కృష్ణ శేకులు, చింతల కృష్ణ సత్యనారాయణ యాదగిరి భాగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి బాలరాజు మైనారిటీనాయకులుఅక్రమ్ ,నర్సింలు,ప్రశాంత్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఏడు కాలనీలకు ఉపశమనం డ్రైనేజ్ సమస్యకు ఫుల్ స్టాప్

**మల్కాజిగిరి ఏప్రిల్ 12 పల్లె వెలుగు**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన ఏడు కాలనీలలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా ఎంఈఎస్ కాలనీ, కాశీపురం, శ్రీనివాసిక కాలనీ, గ్రీన్ ల్యాండ్, ఎమ్ హెచ్ ఆర్ కాలనీ, గంగా ఎవెన్యూ, మురళీకృష్ణ కాలనీల ప్రతినిధులు ఈరోజు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కాలనీలలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ట్రంక్ మెయిన్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ సమస్యపై జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి సమస్య తీవ్రతను వివరించారు. ఫలితంగా రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభానికి మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి తన ప్రాధాన్యమని, ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. శ్రీరాంసాగర్-ఎల్లంపల్లి మధ్య ఉన్న పరీవాహక ప్రాంతం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్నది. ఈ స్థితిని వర్షాకాలంలో ప్రతీ ఏటా చూస్తాం. ఈ స్థితిలో కాళేశ్వరం లింక్-1 పంపులు తిప్పే అవసరం రాదు. ఎల్లంపల్లి నుంచే లింక్-2 పంపులు తిప్పి నీటిని మిడ్‌మానేరుకు చేరవేయడం, అక్కడి నుంచి ఎగువకు కొండపోచమ్మ సాగర్ దాకా ఎత్తిపోయడం, దిగువ మానేరుకు, అక్కడి నుంచి కాకతీయ కాలువ ద్వారా శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండో దశ ఆయకట్టుకు నీటి సరఫరా, పునరుజ్జీవన పథకం ద్వారా శ్రీరాంసాగర్ జలాశయానికి నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది. ఇక మూడోది.. పై



రెండుచోట్ల నీటి లభ్యత లేని సందర్భాల్లో మాత్రమే లింక్-1, లింక్-2 పంపులను తిప్పవలసిన అవసరం ఏర్పడుతుంది. ఎన్నో నెలలు, ఎన్నో వందల గంటలు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఆర్ విద్యాసాగర్‌రావు, ఇతర విశ్రాంత ఇంజనీర్లతో మేథోమథనం జరిగిన తర్వాతనే ప్రాజెక్టు ఒక స్వరూపం సంతరించుకొన్నది. అందుకు నేను ప్రత్యక్ష సాక్షిని. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు, వరద కాలువ ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు స్థిరీకరణ అన్నది కాళేశ్వరం ప్రాజెక్టు ప్లానింగ్‌లో ఒక ముఖ్యమైన అంశం. ఈ ఇరిగేషన్ ప్లానింగ్‌ను కేంద్ర జల సంఘం కూడా ఆమోదించింది. స్థిరీకరణకు నీటి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ వాస్తవాలు తెలియనివారే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలకు పూనుకొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, టూరిజం, పట్టణాభివృద్ధి, పర్యావరణం, దేశీయ జల రవాణా, ఆయకట్టు స్థిరీకరణ..తదితర రంగాలను ప్రభావితం చేసి తెలంగాణ సమగ్ర వికాసానికి దోహదం చేసే ఒక ప్రగతి రథంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ 2019 నుంచి 2023 మొత్తం 20,33,572 ఎకరాలకు (కొత్త + స్థిరీకరణ కలిపి) విజయవంతంగా నీటిని అందించింది. ఇందులో కొత్త ఆయకట్టును సృష్టించడంతో పాటు శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవ దశ ఆయకట్టుకు, నిజాంసాగర్ ఆయకట్టుకు కలిపి 17 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరించడం జరిగింది.

ఇరిగేషన్ ప్లానింగ్‌ను కేంద్ర జల సంఘం కూడా ఆమోదించింది. స్థిరీకరణకు నీటి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ వాస్తవాలు తెలియనివారే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలకు పూనుకొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, టూరిజం, పట్టణాభివృద్ధి, పర్యావరణం, దేశీయ జల రవాణా, ఆయకట్టు స్థిరీకరణ..తదితర రంగాలను ప్రభావితం చేసి తెలంగాణ సమగ్ర వికాసానికి దోహదం చేసే ఒక ప్రగతి రథంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ 2019 నుంచి 2023 మొత్తం 20,33,572 ఎకరాలకు (కొత్త + స్థిరీకరణ కలిపి) విజయవంతంగా నీటిని అందించింది.తెలంగాణ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఉన్న చారిత్రక కరవులను, వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా నిర్మూలించడంలో కాళేశ్వరం దోహదం చేసింది.కాళేశ్వరం కారణంగా తెలంగాణ వ్యవసాయం చారిత్రాత్మక వృద్ధి సాధించింది. మొత్తం పంట దిగుబడి 1.07 కోట్ల టన్నుల (2013-14) నుంచి 4.65 కోట్ల టన్నుల (2022-23)కు పెరిగింది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. వరి ఉత్పత్తి 2014లో 68 లక్షల టన్నుల నుంచి 2023 నాటికి 2.70 కోట్ల టన్నులకు పెరిగింది. సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుంచి 2.20 కోట్ల ఎకరాలకు భారీగా విస్తరించింది. ఇటీవల భారత ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి విడుదల చేసిన జాతీయ ఆర్థిక సర్వేలో ఈ వాస్తవాన్ని గుర్తించి ఈ కింది విధంగా నమోదు చేసింది.కాళేశ్వరంలో భారీ జలాశయాలు నిర్మించిన కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలాల మట్టం భవిష్యత్తులో కూడా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే తన సూచించారు. అసోసియేషన్ అధ్యక్షులు మన్మథ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, మురళీకృష్ణ, భూపతి రెడ్డి, త్రిశాంక్ రెడ్డి, తోట సురేందర్ రెడ్డి, పూర్ణచందర్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, రాచకొండ వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గొప్పవరం సీ ఎంఆర్ ఎఫ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు -మల్లేశం గౌడ్



**మెదక్ కొల్చారం ఏప్రిల్ 12 పల్లె వెలుగు**

ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు తిరిగి పొందడానికి గొప్ప వరంగా సీఎంఆర్ఎఫ్ ఫండ్ నిలుస్తుందని ఈ సందర్భంగా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ గత ఆరు నెలల క్రితం ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకొని తనకు రావాల్సిన దావకానకు అయిన ఖర్చులకోసం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో మంజూరైన 60000 సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారునికి వరిగుంత గ్రామపంచాయతీ ఆవరణలో వరిగుంతం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులసమక్షంలోఅందించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మీకు అత్యవసర సమయాల్లో ప్రైవేట్ దావకాలలో చికిత్స చేసుకున్నట్లయితే అట్టి బిల్లులు తీసుకువచ్చి ఇచ్చినట్లయితే మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారా మీకు అయిన దావఖాన ఖర్చుల మీకు ఇప్పించడానికి మేము ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశం అందరూ కూడా సద్వినియం చేసుకొని. అంతేకాకుండా గడిచిన రెండున్నర సంవత్సరాలలో మన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మన మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ద్వారా సుమారుగా కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పటివరకు ఇప్పించడం జరిగిందని ఈ మీడియా ద్వారా మండల ప్రజలకు తెలియపరుస్తున్నాం. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విటల్ గౌడ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చనపల్లి శ్రీరాములు వార్డు సభ్యులు బోడ దాస్ గౌడ్ పరిగ రమేష్ పెంట్యా నాయక్ సీనియర్ నాయకులు మల్లేశం శేఖర్ సత్యనారాయణ రాజు కిష్టాపూర్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభాకర్ చిన్నారపు మల్లేశం ఎల్లప్ప గారి సత్యనారాయణ శ్రీహరి జోపేట ఉపేందర్ తిమ్మయ్య గారి మొగులయ్య తెలుపుగొండ కిష్టయ్య గుడాల గంగులు వడ్ల చంద్రం కమ్మర్ శేఖర్ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మల్కాజిగిరి ఏప్రిల్ 12 పల్లె వెలుగు**



మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి డివిజన్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మౌలాలి డివిజన్లోని ప్రగతి నగర్లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే లక్ష్మీ నగర్లో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు మరియు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పలువురు మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మౌలాలి డివిజన్ భరత్ నగర్కు చెందిన కారింగుల రాణి గౌడ్ భర్త వెంకటేష్ గౌడ్ మరణంపై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈస్ట్ మారుతి నగర్కు చెందిన భాగ్యానంద్ రావు తల్లి కళావతి మరణంపై, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్కు చెందిన ప్రభాకర్ రెడ్డి తండ్రి నరసింహా రెడ్డి (నరసింహానంద స్వామి) మరణంపై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారేడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, జోగు శీను, దినేష్, నవాబు, సాయికిరణ్, హబీబ్, గణేష్, మురళి నాయుడు, హరీష్ రెడ్డి, నర్సింగరావు, ఫరీద్, సురేష్, బాలకృష్ణ, పేపర్ శీను, బంగారు మల్లేష్, అరుణ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్కరణలు-కొన్ని సూచనలు

**ఏప్రిల్:12 పల్లె వెలుగు**

జోడుగుర్రాల స్వారీ జేమ్స్ బాండ్ సినిమాలో తప్ప నిత్యజీవితంలో ఆ సర్కస్ ఫీట్ సాధ్యం కాదు! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విద్యారంగంలో సంస్కరణ కోసం ఒకవైపు ఆకునూరి మురళి కమిషన్ వేసి, మరోవైపు కె.కేశవరావు విద్యాకమిషన్ ప్రకటించి చేసే ప్రయాణం నిజంగా జోడుగుర్రాల స్వారీ లాంటిదే! ఈ రెండు గుర్రాలు కూడా దేనికదే ప్రత్యేకం, కాడి కలుపుకుపోయో రకం కానేకాదు. కమిషన్ నిర్ణయం మాత్రమే ఫైనల్ కాదు, 'ఏవైనా సమస్యలు ఉంటే కేశవరావుకు చెప్పుకోండి' అని ముఖ్యమంత్రినే ప్రకటించడం మాట ప్రజాస్వామికమే అయినా చేతల్లో వైవిధ్యం కనిపిస్తుంది. స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యా అభివృద్ధి అవుతుందని కేశవరావు నమ్ముతారు. ఆకునూరి మురళి ప్రభుత్వం ఆధ్వర్యంలోని పబ్లిక్స్కూల్స్ తప్ప మరోమార్గం లేదనేది ఆయన నమ్మకం. ఇరువురిది పరస్పర విరుద్ధమైన ఆర్థిక ప్రణాళిక. సమన్వయం చేయగలిగితే పర్వాలేదు! వికటిస్తే విద్యావ్యవస్థనే అస్తవ్యస్తమవుతుంది. వ్యక్తిగత సర్దుబాట్ల కంటే వ్యవస్థాగత సర్దుబాటు ముఖ్యం. కొత్త విధానం ప్రవేశపెట్టినప్పుడు అపోహలకు, అపార్థాలకు అవకాశం లేకుండా ఎదురయ్యే సవాళ్లు పరిష్కారం చేయాల్సి ఉంటుంది. మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అధ్యక్షతన వేసిన విద్యాకమిషన్ తెలంగాణా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థపై సుదీర్ఘ అధ్యయనం చేసి ఓ నివేదిక అందజేసింది. ఆ నివేదిక ఆధారంగా ఈ ఏడాది బడ్జెట్లో ఆరు వేల కోట్ల రూపాయలు కేటాయింపులు ఉండాలి, కానీలేవు, అయినా ప్రభుత్వ బడిని సంస్కరిస్తామని ప్రభుత్వం అంటున్నది. నర్సరీ నుండి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకోసం ఈ ఏడాది ఓ వంద నియోజకవర్గాలు, రెండు వందల మండలాల్లో మండ లానికి రెండు ప్రభుత్వ పాఠశాలల చొప్పున నాలుగు వందల పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ జరుగుతోంది. ఒక్కోపాఠశాలకు పదిహేను కోట్ల రూపాయల బడ్జెట్తో 1500 మంది పిల్లల నమోదుతో "తెలంగాణా పబ్లిక్ స్కూల్స్" ఏర్పడతాయి. ఎవరేమి చెప్పినా ప్రభుత్వ బడులలో నమోదు శాతం పడిపోతు, మూతపడుతున్న దశలో తాజా సంస్కరణ అనివార్యం! ఈ ఏడాది పార్లమెంటులో ప్రవేశపెట్టిన నివేదికలో రాష్ట్రంలో 1920 ప్రభుత్వ బడుల మూతతో దేశంలో రెండవ స్థానంలో నిలబడ్డాం. ఇక విద్యాప్రమాణాలు దృష్ట్యా చూసినప్పుడు దేశంలో మనర్యాంకు 26వ స్థానంలో ఉంది. ఈ రెండు గణాంకాల సూచిక ప్రభుత్వ బడులు సంస్కరణ అనివార్యతకు సూచిక. కనుక విద్యాకమిషన్ సూచనలు నూటికి నూరుశాతం ఆమోదయోగ్యం. ఇక సమస్యలు గుర్తించడానికి, నిర్వాహణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక విద్యాబోర్డులను ఏర్పరచడం. సంస్కరణ పారదర్శకంగా అమలు జరగాలంటే, ఈ విద్యాబోర్డులలో విద్యారంగంలో నిపుణులు, మాజీ విద్యాశాఖ అధికారులను సైతం జిల్లా రాష్ట్ర స్థాయిలో భాగస్వా ములను చేయాలసి ఉంటుంది. ఒక్కో మండలంలో 30 ప్రాథమిక పాఠశాలలు, ఓ ఏడెనిమిది ఉన్నత పాఠశాలలు, ఐదారు ప్రాథమికోన్నత పాఠశాలలు స్థానంలో రెండే పాఠశాలల ఎంపిక, స్థాపన, నిర్వాహణ ఒక రకంగా చిక్కు సమస్యనే? పాఠశాల యాక్సెస్ అనబడే సరికొత్త సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. వాస్తవానికి విద్యాకమిషన్ తొలుత సిఫార్సు చేసిన విధంగా మండలానికి మూడు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్, నాలుగు తెలంగాణా ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పరచి ఉంటే కొంతలో కొంతైనా మండలంలో యాక్సెస్ సర్దుబాటు కాస్తా సమస్య తేలికయ్యేది. ఇప్పుడు రెండే రెండు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ స్థాపన మూలంగా ట్రాన్స్పోర్ట్ సౌకర్యం అనేది తప్పనిసరి అవుతుంది. ఈ ఏడాది బడ్జెట్లో దానికి అవకాశం కల్పించలేదు. ఐదేండ్ల కాలపరిమితిలో రాష్ట్రంలో ఉన్న 26వేల వివిధ రకాల పాఠశాలల స్థానంలో సమగ్ర సౌకర్యాలతో కేవలం రెండువేల తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ మాత్రమే ఉనికిలో ఉంటాయి. తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనే అంశంలో భౌతికపరమైన అంశం ఎలావున్నా కొన్ని చట్టబద్ధమైన, నిర్వాహణాపరమైన సంక్లిష్టతలు తొలగించుకోవాలసి ఉంటుంది. అందులో మొదటిది మాతృభాషలో విద్యాబోధన. మనఫెడరల్ వ్యవస్థలో కేంద్ర విద్యాచట్టానికి లోబడి రాష్ట్ర చట్టం ఉండాలి. విద్యాహక్కుచట్టం 1 నుండి 5 తరగతులు మాతృభాషలో విద్యాబోధన తప్పనిసరి



చేసినందువల్ల, విద్యా కమిషన్ ఈవిషయంలో సడలింపు ఇవ్వాలి. నర్సరీ నుండి 5వతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంతోపాటు, మాతృభాష మాధ్యమం సైతం ఆప్షన్గానైనా అనుమతించే సవరణ తప్పనిసరి. ఎందుకంటే పిల్లలకు తమది కాని ఏ భాషనైనా ఆధిపత్య భాషనే అవుతుంది. మారుతున్న ప్రాపంచిక పరిస్థితులలో ఆంగ్లం ప్రాధాన్యతనే సుదీర్ఘకాలం ఉంటుందని భావించలేము. ఇక రెండవ అంశం, తెలంగాణా పబ్లిక్ స్కూల్సనందు ఉత్తీర్ణత 35మార్కుల నుండి 45మార్కులకు పెంచడం. ఓ శతాబ్దకాలంగా మన విద్యా మేధావులు ఈ ఉత్తీర్ణత ప్రమాణమే అశాస్త్రీయ అంశమని తేల్చారు. అందుకే విద్యాహక్కు చట్టం-2009లో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిబిఐ)ని తెచ్చారు. దీని ప్రకారం విద్యార్థుల విద్యా సామర్థ్యాల కొలమానం గ్రేడులేకాని మార్కుల ప్రాతిపదిక కాదు. మరి ఈ కొలమానం పదవతరగతి,12వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎలా అమలు చేసేది చిక్కు సమస్యనే! విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రమాణాలు కొలమానమే కాని మార్కుల ప్రాతిపదిక ఉండదు. ఒకవేళ మనం అమలు చేసినా 35మార్కుల నుండి ఉత్తీర్ణత శాతం 45శాతంగా నిర్ణయం చేయడం సమంజసం కాదు. కనీసం మధ్యేమార్గంగా నలభై మార్కులకు కుదించడం లేదా అన్ని సబ్జెక్టులు సరాసరి నలభై చూసి ఉత్తీర్ణత ప్రమాణం నిర్ణయించడం కూడా చేయవచ్చును. ఇంజ నీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ విద్యకు ప్రవేశపరీక్ష లేనందున ఇంటర్ పరీక్షలకే అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ఒకవేళ ఇంటర్, పది పరీక్షలు మార్కుల ప్రాతిపదికన నిర్వహించినా సిసిఐ విధానంలోనే నిర్వహించాల్సి ఉంటుంది. ఇక తెలంగాణాలో ఉన్న ప్రయివేటు విద్యా వ్యవస్థ కూడా "తెలంగాణా పబ్లిక్ స్కూల్స్"విధానాలనే నూటికి నూరుశాతం అనుసరించేలా చూడాలి. ఇక మూడవ ప్రధాన అంశం, ఉపాధ్యాయ విద్యలో సంస్కరణ. ఉపాధ్యాయ విద్యలో నర్సరీ, ప్రాథమిక విద్య,ఉన్నత పాఠశాల విద్య మొత్తానికి రెండేరకాల శిక్షణ కోర్సులు సూచించింది. ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ,సెకండరీ ఉపాధ్యాయ శిక్షణ, రెంటికీ పీజీని కనీసం అర్హతగా కమిషన్ సూచించింది. కనుక టెట్, ఆటోమేటిక్ అడ్వాన్స్ ప్రమోషన్, అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు లాంటి ఆర్థిక సమస్యలు ఇక కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు ఉండే అవకాశం లేదు. ఇక నర్సరీ నుండి ఇంటర్ వరకు పాలు, రాగి జావ బ్రేక్ఫాస్ట్గా సూచించడం, ఇంటర్మీడియట్కు కూడా మధ్యాహ్న భోజనం విస్తరణ అనే అంశాలు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనబడే కాన్సెప్ట్ నుండి వచ్చిన సౌకర్యాలు. ఏ రకంగా చూసినా చిన్నచిన్న మార్పులతో ప్రభుత్వ బడులు సంస్కరణకు ఇంతకంటే మార్గం లేదు. నూతన సిపార్సు ప్రకారం 3-18 వయస్సు పిల్లలకు విద్యాహక్కు చట్టం వర్తింపజేయాల్సి ఉన్నందున నర్సరీ నుండి 12వ తరగతి వరకు పాఠశాల వ్యవస్థ, డిగ్రీ కళాశాలలు, టెక్నికల్ విద్యను యూనివర్సిటీలకు అనుసంధానం చేసి రెండే రెండు విద్యావ్యవస్థలుగా పునర్వ్య వస్థీకరణ చేయడం ప్రభుత్వం ముందున్న ఉత్తమమైన మార్గం. కనుక గత నలభై ఏళ్లుగా మార్పులు జీర్ణించుకోలేక కుదేలైన ప్రభుత్వ పాఠశాల, ఉన్నత విద్యావ్యవస్థకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసిన ఖ్యాతి సంస్కరణ ద్వారా సర్కార్కు దక్కుతుంది. ఐదేండ్ల కాలపరిమితిలో రాష్ట్రంలో ఉన్న 26వేల వివిధ రకాల పాఠశాలల స్థానంలో సమగ్ర సౌకర్యాలతో కేవలం రెండువేల తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ మాత్రమే ఉనికిలో ఉంటాయి. తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనే అంశంలో భౌతికపరమైన అంశం ఎలావున్నా కొన్ని చట్టబద్ధమైన, నిర్వాహణాపరమైన సంక్లిష్టతలు తొలగించుకోవాలసి ఉంటుంది. అదనపు ఇంక్రిమెంట్లు లాంటి ఆర్థిక సమస్యలు ఇక కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు ఉండే అవకాశం లేదు. ఇక నర్సరీ నుండి ఇంటర్ వరకు పాలు, రాగి జావ బ్రేక్ఫాస్ట్గా సూచించడం, ఇంటర్మీడియట్కు కూడా మధ్యాహ్న భోజనం విస్తరణ అనే అంశాలు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనబడే కాన్సెప్ట్ నుండి వచ్చిన సౌకర్యాలు. ఏ

రకంగా చూసినా చిన్నచిన్న మార్పులతో ప్రభుత్వ బడులు సంస్కరణకు ఇంతకంటే మార్గం లేదు. నూతన సిపార్సు ప్రకారం 3-18 వయస్సు పిల్లలకు విద్యాహక్కు చట్టం వర్తింపజేయాల్సి ఉన్నందున నర్సరీ నుండి 12వ తరగతి వరకు పాఠశాల వ్యవస్థ, డిగ్రీ కళాశాలలు, టెక్నికల్ విద్యను యూనివర్సిటీలకు అనుసంధానం చేసి రెండే రెండు విద్యావ్యవస్థలుగా పునర్వ్య వస్థీకరణ చేయడం ప్రభుత్వం ముందున్న ఉత్తమమైన మార్గం. కనుక గత నలభై ఏళ్లుగా మార్పులు జీర్ణించుకోలేక కుదేలైన ప్రభుత్వ పాఠశాల, ఉన్నత విద్యావ్యవస్థకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసిన ఖ్యాతి సంస్కరణ ద్వారా సర్కార్కు దక్కుతుంది. ఐదేండ్ల కాలపరిమితిలో రాష్ట్రంలో ఉన్న 26వేల వివిధ రకాల పాఠశాలల స్థానంలో సమగ్ర సౌకర్యాలతో కేవలం రెండువేల తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ మాత్రమే ఉనికిలో ఉంటాయి. తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనే అంశంలో భౌతికపరమైన అంశం అందులో మొదటిది మాతృభాషలో విద్యాబోధన. మనఫెడరల్ వ్యవస్థలో కేంద్ర విద్యాచట్టానికి లోబడి రాష్ట్ర చట్టం ఉండాలి. విద్యాహక్కుచట్టం 1 నుండి 5 తరగతులు మాతృభాషలో విద్యాబోధన తప్పనిసరి చేసినందువల్ల, విద్యా కమిషన్ ఈవిషయంలో సడలింపు ఇవ్వాలి. నర్సరీ నుండి 5వతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంతోపాటు, మాతృభాష మాధ్యమం సైతం ఆప్షన్గానైనా అనుమతించే సవరణ తప్పనిసరి. ఎందుకంటే పిల్లలకు తమది కాని ఏ భాషనైనా ఆధిపత్య భాషనే అవుతుంది. మారుతున్న ప్రాపంచిక పరిస్థితులలో ఆంగ్లం ప్రాధాన్యతనే సుదీర్ఘకాలం ఉంటుందని భావించలేము. ఇక రెండవ అంశం, తెలంగాణా పబ్లిక్ స్కూల్సనందు ఉత్తీర్ణత 35మార్కుల నుండి 45మార్కులకు పెంచడం. ఓ శతాబ్దకాలంగా మన విద్యా మేధావులు ఈ ఉత్తీర్ణత ప్రమాణమే అశాస్త్రీయ అంశమని తేల్చారు. అందుకే విద్యాహక్కు చట్టం-2009లో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిబిఐ)ని తెచ్చారు. దీని ప్రకారం విద్యార్థుల విద్యా సామర్థ్యాల కొలమానం గ్రేడులేకాని మార్కుల ప్రాతిపదిక కాదు. మరి ఈ కొలమానం పదవతరగతి,12వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎలా అమలు చేసేది చిక్కు సమస్యనే! విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రమాణాలు కొలమానమే కాని మార్కుల ప్రాతిపదిక ఉండదు. ఒకవేళ మనం అమలు చేసినా 35మార్కుల నుండి ఉత్తీర్ణత శాతం 45శాతంగా నిర్ణయం చేయడం సమంజసం కాదు. కనీసం మధ్యేమార్గంగా నలభై మార్కులకు కుదించడం లేదా అన్ని సబ్జెక్టులు సరాసరి నలభై చూసి ఉత్తీర్ణత ప్రమాణం నిర్ణయించడం కూడా చేయవచ్చును. ఇంజ నీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ విద్యకు ప్రవేశపరీక్ష లేనందున ఇంటర్ పరీక్షలకే అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ఒకవేళ ఇంటర్, పది పరీక్షలు మార్కుల ప్రాతిపదికన నిర్వహించినా సిసిఐ విధానంలోనే నిర్వహించాల్సి ఉంటుంది. ఇక తెలంగాణాలో ఉన్న ప్రయివేటు విద్యా వ్యవస్థ కూడా "తెలంగాణా పబ్లిక్ స్కూల్స్"విధానాలనే నూటికి నూరుశాతం అనుసరించేలా చూడాలి. ఇక మూడవ ప్రధాన అంశం, ఉపాధ్యాయ విద్యలో సంస్కరణ. ఉపాధ్యాయ విద్యలో నర్సరీ, ప్రాథమిక విద్య,ఉన్నత పాఠశాల విద్య మొత్తానికి రెండేరకాల శిక్షణ కోర్సులు సూచించింది. ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ,సెకండరీ ఉపాధ్యాయ శిక్షణ, రెంటికీ పీజీని కనీసం అర్హతగా కమిషన్ సూచించింది. కనుక టెట్, ఆటోమేటిక్ అడ్వాన్స్ ప్రమోషన్, అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు లాంటి ఆర్థిక సమస్యలు ఇక కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు ఉండే అవకాశం లేదు. ఇక నర్సరీ నుండి ఇంటర్ వరకు పాలు, రాగి జావ బ్రేక్ఫాస్ట్గా సూచించడం, ఇంటర్మీడియట్కు కూడా మధ్యాహ్న భోజనం విస్తరణ అనే అంశాలు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ అనబడే కాన్సెప్ట్ నుండి వచ్చిన సౌకర్యాలు. ఏ రకంగా చూసినా చిన్నచిన్న మార్పులతో ప్రభుత్వ బడులు సంస్కరణకు ఇంతకంటే మార్గం లేదు. నూతన సిపార్సు ప్రకారం 3-18 వయస్సు పిల్లలకు విద్యాహక్కు చట్టం వర్తింపజేయాల్సి ఉన్నందున నర్సరీ నుండి 12వ తరగతి వరకు పాఠశాల వ్యవస్థ, డిగ్రీ కళాశాలలు, టెక్నికల్ విద్యను యూనివర్సిటీలకు అనుసంధానం చేసి రెండే రెండు విద్యావ్యవస్థలుగా పునర్వ్య వస్థీకరణ చేయడం ప్రభుత్వం ముందున్న ఉత్తమమైన మార్గం. కనుక గత నలభై ఏళ్లుగా మార్పులు జీర్ణించుకోలేక కుదేలైన ప్రభుత్వ పాఠశాల, ఉన్నత విద్యావ్యవస్థకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసిన ఖ్యాతి సంస్కరణ ద్వారా సర్కార్కు దక్కుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com